సాక్షి 24|7

వనపర్తి

సోమవారం 21-8-2017



మనమే టాప్

రికార్డుస్థాయిలో గొర్రెలయూనిట్ల పంపిణీ

- రాష్ట్రంలోనే మహబూబ్‌నగర్‌కు మొదటి స్థానం
- నాలుగో స్థానంలో జోగులాంబ గద్వాల
- తమిళనాడు, రాజస్థాన్ నుంచి గొర్రెల కొనుగోలు
- రాజస్థాన్‌లో మహబూబ్‌నగర్ అధికారుల బృందం
- రెండురోజుల్లో లబ్ధిదారులను తీసుకెళ్లేందుకు చర్యలు

సాక్షి, మహబూబ్‌నగర్: కులవృత్తులను బలోపేతం చేయడంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గొల్ల, కురుమలకు సబ్సిడీ గొర్రెల పంపిణీలో పాలమూరు ప్రాంతం అగ్రగామిగా నిలిచింది. ఉమ్మడి పాలమూరులోని మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, జోగుళాంబగద్వాల, వనపర్తి జిల్లాలో రికార్డుస్థాయిలో గొర్రెల పంపిణీ జరుగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లా రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచింది. జోగుళాంబగద్వాల జిల్లా 4వ స్థానంలో నిలిచింది. ఇదేఊపును మున్ముందు కొనసాగించాలని అధికార యంత్రాంగం ప్రణాళికలు రచిస్తోంది. ప్రస్తుతం గొర్రెలు కొనుగోళ్లు చేస్తున్న కర్ణాటకలో ధరలు అమాంతం పెరగడం, నాణ్యమైనవి లభించకపోవడంతో అధికారులు రూటు మార్చారు. తమిళనాడు, రాజస్థాన్‌లో కొనుగోలు చేయనున్నారు. ఇప్పటికే తమిళనాడు నుంచి మహబూబ్‌నగర్ జిల్లా అధికారులు 8యూనిట్లు కొనుగోలు చేయగా.. తాజాగా రాజస్థాన్‌లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. రెండురోజుల్లో లబ్ధిదారులను రాజస్థాన్ తీసుకెళ్లేలా అధికారులు ప్రణాళిక

మిగతా 2వ పేజీలో ▶

రెండ్రోజుల్లో రాజస్థాన్ గొర్రెలు

కర్ణాటకలో గొర్రెల కొనుగోలు ఇబ్బందికరంగా మారింది. ప్రస్తుతం అక్కడ ధరలు అమాంతం పెంచేశారు. మహబూబ్‌నగర్ కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆదేశాల మేరకు తమిళనాడులోని 5జిల్లాల్లో పర్యటించాం. అక్కడి నుంచి ఇప్పటివరకు 8యూనిట్లు తీసుకొచ్చాం. అలాగే రాజస్థాన్‌లో పరిశీలించగా అనుకూలంగా ఉన్నట్లు తెలిసింది. అక్కడి పరిస్థితులను తట్టుకున్న గొర్రెలకు మన దగ్గర పోషణ సులువుగా ఉంటుంది. అక్కడ కేవలం తుమ్మ, జమ్మి చెట్ల మీదనే ఆధారపడి గొర్రెల పెంపకం సాగుతోంది. మొదటి విడతగా అక్కడి నుంచి 8యూనిట్లు తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టాం. రెండు రోజుల్లో లబ్ధిదారులను తీసుకెళ్లి జిల్లాకు తెస్తాం.

- దుర్గయ్య, పశుసంవర్ధక శాఖ అధికారి, మహబూబ్‌నగర్



గద్దర్ కొత్త గెటప్



సామాజిక ఓట్లు బందీ

- ఏ వర్గానికి న్యాయం చేశారో చెప్పాలి
- టీమాస్ ఫోరం సభలో గద్దర్

వివరాలు 11లో

మెట్టపంటలకు ఊపిరి



ఖిల్లాఘనపురం సమీపంలో కళకళలాడుతున్న మొక్కజొన్న

- రైతుల్లో ఆశలు నింపిన ముసురువాన
- జిల్లాలో పలుచోట్ల విస్తారంగా వర్షాలు

- వనపర్తి

2లో

నేలరాలిన విద్యాసుమాలు

- పాముకాటుతో ఇద్దరు విద్యార్థుల మృతి
- వలస కుటుంబంలో విషాదఛాయలు
- నర్సింగాపురంలో దుర్ఘటన



మృతిచెందిన చిన్నారులు

తమ పిల్లలకు బంగారు భవిష్యత్ ఇవ్వాలని కలలుగన్న ఆ తల్లిదండ్రుల ఆశలు అడియాసలయ్యాయి. ప్రతిరోజు ఉదయాన్నే ఫోన్‌లో 'అమ్మా.. నాన్నా' అంటూ పలకరించే గొంతులు మూగబోయాయి. కాలనీలో అందరితో కలసిమెలసి ఆడుకునే చిన్నారులు పాముకాటుకు బలయ్యారు. ఒకేఇంట్లో ఇద్దరు మగపిల్లలు మృత్యువాతపడడంతో ఆ పేదింటి తల్లిదండ్రులకు కడుపుకోతే మిగిలింది. ఈ విషాదకర సంఘటన నర్సింగాపురంలో చోటుచేసుకుంది.

- మదనాపురం

వివరాలు 3లో

టార్గెట్ 2019

గెలుపే లక్ష్యంగా దూకుడు
పెంచిన టీఆర్ఎస్, కాంగ్రెస్

- రెండేళ్లకు ముందుగానే రాజకీయ వే'డీ'
- క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువయ్యేందుకు నాయకుల యత్నం
- రెండు పార్టీల్లోకి పెరిగిన వలసలు
- కాంగ్రెస్‌లో చేరికలతో టీఆర్ఎస్‌లో అలజడి

సాక్షి, వనపర్తి: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా.. రెండేళ్ల ముందుగానే జిల్లాలో అధికార, విపక్షాలు తమ వే'డీ'ని రగిలిస్తున్నాయి. టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ బలాబలాలను మరింత పెంచుకునేందుకు క్షేత్రస్థాయిలో దూకుడు పెంచాయి. ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వారికి దగ్గరవుతున్నారు. అదే సమయంలో స్థానికఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి నిత్యం ప్రజల మధ్యే ఉంటూ ప్రభుత్వ వ్యతిరేక ఓటును తనవైపునకు తిప్పుకునేందుకు యత్నిస్తున్నారు. వీర్దిదరు ఒకరిపై మరొకరు ఏదో ఒక కార్యక్రమాన్ని వేదికగా చేసుకుని ఆరోపణలు, ప్రత్యారోపణలతో పార్టీ నాయకులు, కార్యకర్తల్లో జోష్

మిగతా 2వ పేజీలో ▶



వనపర్తి | సోమవారం
ఆగస్టు | 21 | 2017 సాక్షి

నేడు కత్తేపల్లిలో మృత్యుంజయ హోమం



కత్తేపల్లిలో మౌనదీక్ష చేపట్టిన స్వామి

ఆత్మకూర్ (కొత్తకోట): మండలంలోని కత్తేపల్లిలో అతి పురాతనమైన వీరన్నగుట్టపై వెలసిన షెడ్స్థల పీఠం ఓంకార క్షేత్రంలో లోక కల్యాణం కోసం పీఠాధిపతి ఉమాపతయ్య స్వామి నెలరోజుల పాటు మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం శ్రావణ మాసం చివరిరోజు, అమావాస్యను పురస్కరించుకొని మృత్యుంజయ హోమం, పార్థివ లింగార్చన, జయపాషుపత హోమం తదితర పూజా కార్యక్రమాలు చేపడుతున్నామని నిర్వాహకులు తెలిపారు. అలాగే శని, శుక్రుడు, రాహువు, కేతువు, ఆదిదేవతలు, ప్రత్యేక దేవతాసహిత కొలువైన 12 దేవతా విగ్రహాలకు పూజలు జరుపుతామని, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

నిరంజన్‌రెడ్డి సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరిక



టీ ఆర్‌ఎస్‌లో చేరిన గిరిజనులు

వనపర్తిరూరల్: మండలంలోని వివిధ తండాలకు చెందిన గిరిజనులు ఆదివారం నిరంజన్‌రెడ్డి సమక్షంలో హైదరాబాద్‌లో టీఆర్‌ఎస్‌లో చేరినట్లు మెంటెపల్లి సర్పంచ్ పురుషోత్తంరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సవాయిగూడెం గ్రామ పరిధిలోని తూర్పు తండా, చెరువు ముందరి తండా, జంబుల తండా, శ్రీనివాసపురం తండాతో పాటు తాటిపాముల తండాకు చెందిన గిరిజనులు హైదరాబాద్ తిరుమల్ గిరి, లాల్‌బజార్ ప్రాంతాల్లో జీవనం సాగిస్తున్న 200మందికి పైగా టీఆర్‌ఎస్‌లో చేరినట్లు చెప్పారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు మోంగ్యానాయక్, రాజునాయక్, బీంనాయక్, యుగేందర్‌నాయక్, జంబులనాయక్ ఉన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాణిక్యం, ఎంపీపీ శంకర్‌నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్, మాజీ జెడ్పీటీసీ వెంకట్రావ్, కురుమూర్తియాదవ్, రామకృష్ణ, జనార్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

మనమే టాప్

మొదటి పేజీ తరువాయి

రూపొందించారు.

అమాంతం పెరిగిన ధరలు

గ్రామీణ ప్రాంతాలను ముఖ్యంగా కుల వృత్తులపై ఆధారపడిన గొల్ల, కురుమలకు ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం సబ్సిడీ ధరలకే గొర్రెలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ఒక్కో యూనిట్‌లో 20గొర్రెలు, ఒక పొటేల్‌ను అందజేయాలని నిర్ణయించింది. అందుకోసం లబ్ధిదారులు రూ.31వేలు చెల్లిస్తే.. ప్రభుత్వం రూ.93,750 సబ్సిడీ అందజేయనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 7.92లక్షల మంది సబ్సిడీ గొర్రెల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ రెండు విడతలుగా అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి మండలంలోని కొన్ని గ్రామాలకు మొదటి విడతలో.. మిగతా గ్రామాల్లో రెండో విడతలో అందించనుంది. గొర్రెల కొనుగోలు కోసం కర్ణాటకకు వెళ్లిన అధికారులకు, అక్కడ ఒక్కసారిగా ధరలు పెంచేయడంతో ఆశించిన స్థాయిలో పథకం ముందుకు సాగలేదు. దీనికితోడు కర్ణాటక గొర్రెలను కొనుగోలు చేసేందుకు లబ్ధిదారులు కూడా విముఖత చూపారు.

రూటు మార్చిన అధికారులు

లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ విషయంలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగవించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలపై పశుసంవర్ధక శాఖ అధికారులు దృష్టిసారించారు. కర్ణాటక మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాల్లో ప్రయత్నించాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా మహబూబ్‌నగర్ కలెక్టర్ రొనాల్డ్‌రోస్ ఆదేశాల మేరకు అధికారులు తమిళనాడు, రాజస్థాన్‌పై ఫోకస్ పెట్టారు. తమిళనాడులోని 5జిల్లాలను ఎంపిక చేసుకొని అక్కడి వాతావరణ పరిస్థితులు ఇక్కడికి సరిపోతాయా లేదా అనే విషయంలో అధ్యయనం చేశారు. తమిళనాడులోని కృష్ణగిరి, తేని, శివగంగ, కాంచిపురం తదితర జిల్లాల్లోని గొర్రెలను పరిశీలించారు. ధరల విషయంలో కూడా సానుకూలత లభించడంతో 8యూనిట్లు కొనుగోలు చేసి తీసుకొచ్చారు. తాజాగా రాజస్థాన్ రాష్ట్రంపై దృష్టి పెట్టారు. అక్కడ గొర్రెలు ఇక్కడి వాతావరణాన్ని అన్నివిధాలా తట్టుకోవడంతో పాటు ధరలు కూడా తక్కువగా ఉండటంతో అధికారులు ఆసక్తి చూపుతున్నారు. రాజస్థాన్ నుంచి కూడా 8యూనిట్ల గొర్రెలను తీసుకొచ్చేందుకు ప్రక్రియ పూర్తి చేశారు. రెండు రోజుల్లో లబ్ధిదారులను రాజస్థాన్ తీసుకెళ్లి కొనుగోళ్లు చేయనున్నారు.

పాలమూరు ప్రాంతమే ముందంజ..

గొర్రెల పంపిణీ విషయంలో ఉమ్మడి పాలమూరు ప్రాంతం రాష్ట్రంలో టాప్ స్థానంలో నిలించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 27వేల యూనిట్లు టార్గెట్ ఉండగా.. 2,900 యూనిట్లను పంపిణీ చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానాన్ని ఆక్రమించింది. అలాగే జోగుళాంబ గద్వాల 21వేల యూనిట్ల టార్గెట్ ఉండగా.. ఇప్పటి వరకు 2,750వరకు లబ్ధిదారులకు అందజేసి రాష్ట్రంలో 4వ స్థానంలో నిలిచింది. అయితే లబ్ధిదారులకు అందజేయడంలో కోసం గద్వాల జిల్లాలో మొత్తం 3,094యూనిట్ల గ్రౌండింగ్ పూర్తయ్యింది. త్వరలో వీరందరికీ అందజేయనున్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో 19,253 యూనిట్లకు గాను ఇప్పటి వరకు 2,014యూనిట్లను పంపిణీ చేశారు. వనపర్తి జిల్లాలో 11,844యూనిట్లకు గాను 2,011యూనిట్లను లబ్ధిదారులకు అందజేశారు.

మర్రి చెట్టుకు పూలు మాదిరిగా కనిపిస్తున్న పండ్లు



మర్రి చెట్టుకు విరగకాసిన పండ్లు



పూలు కాదు.. పండ్లే!

శ్రీరంగాపూర్: పచ్చటి ఆకుల మధ్య ఎర్రగా కనిపించేవి పువ్వులు అనుకుంటే పొరపాటే. అవి మర్రి చెట్టుకు గుంపులు గుంపులుగా కాసిన పండ్లు. కాగా దూరం నుంచి వీటిని చూసిన ప్రకృతి ప్రియులు పూలనుకోవడం పరిపాటిగా మారింది.

టార్గెట్ -2019

మొదటి పేజీ తరువాయి

పెంచుతున్నారు. ఇప్పటికిప్పుడు ఏ ఎన్నికలు లేవని తెలిసినా తమ ఉనికిని చాటుకోవాలనే తాపత్రయం ఇరుపార్టీల నేతల్లో కనిపిస్తోంది. అయితే అధికార టీఆర్‌ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీల మధ్య రెండేళ్లకు ముందే నెలకొన్న ఈ రాజకీయ వాతావరణాన్ని జిల్లాప్రజలు ఆసక్తిగా గమనిస్తున్నారని సీనియర్ రాజకీయవేత్తలు పేర్కొంటున్నారు. ఎన్నికలకు కొంత సమయం ఉన్నా క్యాడర్‌ను కాపాడుకోవడంతో పాటు ప్రజలకు దగ్గరయ్యేందుకు ఇలాంటి ఆరోపణలు, విమర్శలు చేయడం సాధారణమని వ్యాఖ్యానిస్తున్నారు.

అభివృద్ధి పేరుతో టీఆర్‌ఎస్..

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తమబలాన్ని పెంచుకుని ప్రతిపక్ష పార్టీలను కోలుకోని దెబ్బతీయాలనే లక్ష్యంతో టీఆర్‌ఎస్ పనిచేస్తోంది. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు టీడీపీ, కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఒకరిద్దరు జెడ్పీటీసీ సభ్యులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, వార్డుసభ్యులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామాలు, జిల్లాకేంద్రంలో పేరుమోసిన చోటామోట నాయకులను పార్టీలో చేర్చుకున్నారు. దీంతో 'మేం బలపడ్డాం' అనే సంకేతాలను ఇతర పార్టీలకు చూపించే ప్రయత్నం చేశారు. 2019 ఎన్నికలలోనూ తమదే అధికారమంటూ గంటాపథంగా చెబుతూ ముందుకుసాగుతున్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే తమను వచ్చే ఎన్నికల్లో గెలిపిస్తాయనే ధీమాలో నిరంజన్‌రెడ్డి ఉన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలే లక్ష్యంగా..

అధికార టీఆర్‌ఎస్ పార్టీ క్యాంపు మరో ఏడాదిలో ఖాళీఅవడం ఖాయమని, తనతో అనేకమంది ప్రజాప్రతినిధులు, నాయకులు టచ్‌లో ఉన్నారని ఎమ్మెల్యే జి.చిన్నారెడ్డి ఆదివారం జరిగిన ఓ కార్యక్రమంలో అన్న మాటల వెనుక ఆంతర్యం ఏమిటని అందరిలోనూ చర్చనీయాంశంగా మారింది. ఆయన మాటలను నిజంచేసేలా ఇటీవల ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు, 300మంది యువకులు కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకున్నారు. ఈ చేరికలు వరుసగా కొనసాగుతాయని.. ఇది ఆరంభం మాత్రమేనని ఎమ్మెల్యే చెబుతున్నారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా చెప్పుకోదగిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని, కేవలం హామీలు, మాటలతోనే కాలయాపన చేస్తున్నారని వేదిక దొరికినప్పుడల్లా కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. బంగారు తెలంగాణ పేరుతో ప్రలోభాలకు గురిచేసి అధికారపార్టీలో చేర్చుకున్న ప్రజాప్రతినిధులంతా వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్‌లో చేరడం ఖాయమని ఇప్పటినుంచే ప్రచారం చేస్తున్నారు.

అధికార పార్టీలో కలవరం

15రోజులుగా రెండు పార్టీలలోనూ వలసలు పెరిగాయి. అధికారపార్టీలో చేరుతున్న వారి కంటే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న వారి అంశమే జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌లో చేరుతున్న వారిని చూస్తే టీఆర్‌ఎస్‌లో కలవరం మొదలైందని తెలుస్తోంది. అధికారం లేకపోయినా ఎందుకు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇంకా ఎవరైన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరితే అధికార పార్టీపై ఒత్తిడి మరింత పెరుగుతుందని పలువురు అంటున్నారు.

మెట్టపంటలకు ఊపిరి



గోపాల్‌పేట సమీపంలో కళకళలాడుతున్న ఆముదం పంట

వనపర్తి: అల్పపీడనం కారణంగా జిల్లాలో గత రెండురోజులుగా కురిసిన వర్షాలతో మెట్టపంటలకు ఊపిరి పోసినట్లయింది. ఇరవై రోజుల పాటు చుక్క వర్షంలేకపోవడంతో జిల్లావ్యాప్తంగా సాగుచేసిన మెట్టపంటలు వాడుముఖం పట్టాయి. వరుణుడు కరుణించడంతో కురిసిన వర్షాలకు పంటలు కళకళలాడాయి. దీంతో రైతుల ముఖాల్లో సంతోషం కనిపించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో మొక్కజొన్న అత్యధికంగా సాగుచేశారు. ఈ ఖరీఫ్‌లో 52057ఎకరాల్లో సాగు చేయాలనే లక్ష్యం ఉండగా.. ఇప్పటివరకు 23138 ఎకరాల్లో పంటలు వేశారు. తప్పనిసరిగా నీటిఆధారం కావాల్సిన పొట్టదశలో ఉన్న పంటకు తడిలేక ఎండిపోతాయని రైతులు దిగాలుపడుతున్న సమయంలో కురిసిన వానలతో కొత్తఆశలు చిగురిస్తున్నాయి. మక్కతో పాటు కంది, ఆముదం, వేరుశనగ, పెసర, మినుము, పత్తి, మిరప, చెఱుకు పంటలకు సైతం ఈ వర్షాలు ఊపిరినిచ్చాయి. కనీసం పెట్టిన పెట్టుబడైన వస్తుందనే ధీమాలోకి రైతాంగం వచ్చింది.

సాగుచేసిన పంటలు

మొక్కజొన్న 23138, జొన్న 3879, కంది 14662 , పెసర 1324, మినుములు 688, ఉలవలు 10, వేరుశనగ 1324 , ఆముదం 8730, మిరప 62, చెఱుకు 2601, ఉల్లి 292ఎకరాల్లో సాగుచేశారు. ఇదిలాఉండగా గోపాల్‌పేట మండలంలో 11.2మి.మీ వనపర్తి 6.2మి.మీ, ఖిల్లాఘనపురం 8.6 మి.మీ కొత్తకోట 10.0 మి.మీ, పెద్దమందడి 3.2మి.మీ చొప్పున వర్షపాతం నమోదైంది. ఈ వర్షానికి పంటలకు ఊపిరిపోసినట్లయిందని రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

నేలరాలిన విద్యాసుమాలు

- పాముకాటుతో చిన్నారుల మృతి
- వలస జీవుల కుటుంబంలో విషాదఛాయలు
- నర్సింగాపురంలో దుర్ఘటన



మృతిచెందిన చిన్నారులు



రోదిస్తున్న తల్లిదండ్రులు, బంధువులు

మదనాపురం (కొత్తకోట): తమ పిల్లలకు బంగారు భవిష్యత్‌నివ్వాలని కలలుగన్న ఆ తల్లిదండ్రుల ఆశలు అడియాసలయ్యాయి. ప్రతిరోజు ఉదయాన్నే ఫోన్‌లో అమ్మా.. నాన్నా అంటూ పలుకరించే గొంతులు మూగబోయాయి. కాలనీలో అందరితో కలసిమెలసి ఆడుకునే చిన్నారులు విషసర్పం కాటుకు బలై మృతిచెందిన ఘటనను గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఒకే ఇంట్లో ఇద్దరు మగపిల్లలు తమ తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిన విషాదకర సంఘటన మండలంలోని నర్సింగాపురంలో ఆదివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఆశన్న, ఈశ్వరమ్మ దంపతులకు చెందిన హరికృష్ణ(10), మహేష్(8). తల్లిదండ్రులు ఉపాధి కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లారు. దీంతో హరికృష్ణ, మహేష్‌లు నాన్నమ్మ దగ్గర ఉంటూ స్థానిక పాఠశాలలో 4, 3 తరగతులు చదువుతున్నారు. శనివారం రాత్రి అందరూ భోజనం చేసి ఇంట్లో నిద్రకు ఉపక్రమించారు. అర్ధరాత్రి తనకు ఏదో కరిచిందని హరికృష్ణ చెప్పగా.. కుటుంబ సభ్యులు వెంటనే వనపర్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. అక్కడే పరిస్థితి విషమించి మృతిచెందాడు. మృతిచెందిన బాలుడి శవాన్ని ఇంటికి తీసుకువచ్చారు. అప్పటికే నిద్రలో ఉన్న మహేష్ నోటిలో నుంచి నురుగు రావడాన్ని కుటుంబ సభ్యులు గమనించి వెంటనే వనపర్తి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మహబూబ్‌నగర్ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే మృత్యువాత పడ్డారని వైద్యులు నిర్ధారించారు. సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరగా.. వారు పరుగు పరుగున స్వగ్రామానికి చేరుకొని బోరున విలపించారు. ఒకే ఇంట్లో ఇద్దరు చిన్నారులు మృతిచెందడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయం క్షణాల్లో వ్యాపించడంతో పరిసర గ్రామాల ప్రజలు తండోపతండాలు తరలివచ్చి మృతిచెందిన చిన్నారులను చూసి కంటతడి పెట్టారు. తల్లిదండ్రులు, బంధువుల రోదనలు అందరిచేత కంటతడి పెట్టించాయి. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

రూ.1.50 లక్షల ఎక్స్‌గ్రేషియా..

పాముకాటుకు గురై ఒకే ఇంట్లో ఇద్దరు చిన్నారులు మృతిచెందిన విషయాన్ని గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో చలించిపోయిన వారు కలెక్టర్ శ్వేతామహంతితో మాట్లాడి రూ.1.50 లక్షల ఎక్స్‌గేషియా ఇచ్చే విధంగా ఒప్పించారు. దీంతో స్పందించిన కలెక్టర్ బాధిత కుంటుబానికి ఎక్స్‌గేషియా ప్రకటించారు.

పరామర్శించిన ఎమ్మెల్యే ఆల

మృతిచెందిన చిన్నారుల కుటంబాన్ని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. తల్లిదండ్రులను ఓదార్చారు. దహన సంస్కారాల నిమిత్తంగా స్వయంగా రూ.10 వేలు అందజేశారు. కాంగ్రెస్ పార్టీ దేవరకద్ర ఇన్‌చార్జ్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. స్వయంగా రూ.10 వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు.

తాళం వేసిన ఇళ్లలో చోరీ




ఇంటిని పరిశీలిస్తున్న ఎస్‌ఐ తదితరులు

అచ్చంపేట రూరల్: తాళం వేసిన మూడు ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఈ సంఘటన పట్టణంలోని టీచర్స్‌కాలనీలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. టీచర్స్‌కాలనీలో రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఇంటిలో అద్దెకు ఉంటున్న గోపాల్, రాజేందర్ తమ ఇళ్లకు తాళం వేసి వేరే ఊళ్లకు వెళ్లారు. మూడురోజులపాటు ఇళ్లకు తాళాలు ఉండటంతో గమనించిన గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి ఆయా ఇళ్లలోకి ప్రవేశించి 5 తులాల బంగారు ఆభరణాలు, రూ.15 వేల నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఇరుగు పొరుగు వారు వారికి సమాచారం ఇవ్వడంతో పోలీసులకు తెలిపారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం సభ్యులు వచ్చి ఆధారాలను సేకరించారు. సీఐ రామకృష్ణ, ఎస్‌ఐ అనుదీప్ పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

వెంకటాపురంలో బోరుమోటార్ చోరీ

అయిజ (అలంపూర్): మండలంలోని వెంకటాపురంలో శనివారం రాత్రి నాగరాజు వైండింగ్ దుకాణంలో చోరీ జరిగింది. బాధితుని కథనం ప్రకారం.. వెంకటాపురంలో అదే గ్రామానికి చెందిన నాగరాజు ఇనుప రేకులతో దుకాణం ఏర్పాటు చేసుకొని దాంట్లో వైండింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాలిపోయిన మోటార్లకు రీవైండింగ్ చేస్తున్నాడు. అదేవిధంగా కొత్త బోర్‌వెల్ మోటార్లను కూడా విక్రయిస్తున్నాడు. ఎప్పటిలాగే పని ముగించుకొని శనివారం రాత్రి దుకాణానికి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. శనివారం అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దుకాణం వెనక భాగం చెక్కను పగులగొట్టి ఒక బోర్ మోటార్‌ను అపహరించారు. ఆదివారం ఉదయం దుకాణానికి వెళ్లిన నాగరజుకు దుకాణానికి సంబంధించిన రేకులను విడదీసి ఉండడం గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి స్థానిక ఎస్‌ఐ బాల వెంకటరమణ పోలీస్ బృందంతో వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మూడు గంటలు టెన్షన్.. టెన్షన్



లారీ వెళ్తుండటంతో అడ్డంగా వైర్లను తప్పిస్తున్న క్లీనర్

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో వేలాడిన విద్యుత్ వైరు వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడింది. అత్యంత రద్దీగా ఉండడంతోపాటు దేవరకొండ– జడ్చర్ల ప్రధాన రహదారిపై, అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి ఉడిపి హోటల్ వద్దనున్న స్తంభంపైన ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలు వేలాడగా మూడు గంటల వరకు విద్యుత్ సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదు. జడ్చర్ల నుంచి వాహనాలు వేగంగా రావడంతో అక్కడికి వచ్చే వరకే బ్రేక్ వేయడంతో వెనక్కి నుంచి వచ్చే వాహనాలు ఢీకొట్టే పరిస్థితులు దాపురించాయి. విద్యుత్ తీగలు వేలాడుతున్న విషయమై లైన్‌మెన్, ఏఈ, సిబ్బందికి సమాచారమందించినా పట్టించుకున్న పాపాన పోలేదు. మూడు గంటలకు కట్టర్ శ్రీశైలం వచ్చి వైర్లను సరిచేశారు.

నెమలి మృత్యువాత



గద్వాల అర్బన్: గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ జాతీయ పక్షి మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం.. ఆదివారం మధ్యాహ్నం మండలంలోని సంగాల వంతెన దగ్గర ఓ నెమలి రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందింది. స్థానికులు ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు.

కారు, బైక్ ఢీ : రైతు మృతి

నాగర్‌కర్నూల్ క్రైం: కారు, ద్విచక్రవాహనం ఢీకొని ఓ రైతు మృతిచెందాడు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం మండలంలోని దేశిఇటిక్యాల గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మంతటి గ్రామానికి చెందిన రైతు కొత్తె మొగులాలు(38) గ్రామం నుంచి పెద్దాపూర్‌లోని తన బావ ఇంటికి ద్విచక్రవాహనంపై బయలుదేరి వెళ్తున్నాడు. దేశిఇటిక్యాల సమీపంలో వేగంగా వచ్చిన కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో మొగులాలు అక్కడికక్కడే మృతిచెందాడు. సంఘటనపై ఎస్‌ఐ పురుషోత్తం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య

నాగర్‌కర్నూల్: ఓ వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన బిజినేపల్లి మండల కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ కథనం ప్రకారం.. గుంటూరుకు చెందిన రవి, ఆయన భార్య లక్ష్మీదుర్గ(25) గత ఆరు సంవత్సరాల కిందట బిజినేపల్లికి వలస వచ్చారు. రవి స్థానిక వెల్డింగ్ దుకాణంలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఆదివారం రవి బయటికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో లక్ష్మీదుర్గ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తిరిగి వచ్చి చూసిన రవి చుట్టుపక్కల వారికి, పోలీసులకు సమాచారం అందించారు. లక్ష్మీదుర్గ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ తెలిపారు.

శంకరాయపల్లిలో చిరుతల కలకలం



జడ్చర్ల టౌన్ : చిరుతల పాదముద్రలు పరిశీలిస్తున్న జంగయ్య, రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి

జడ్చర్ల టౌన్: మండలంలోని శంకరాయపల్లి సమీపంలో చిరుతపులులు కలకలం రేపాయి. శనివారం రాత్రి కొంగళి జంగయ్య మామిడితోటలో పెద్ద చిరుతతోపాటు చిన్న చిరుత తోటలోకి ప్రవేశించాయి. ఆదివారం ఉదయం తోటకు వచ్చిన కొంగళి జంగయ్య చిరుతల సంచారాలను గమనించి ఫారెస్ట్ రేంజ్ అధికారి మహేందర్‌కు సమాచారం అందించారు. తోట మొత్తం తిరిగిన రెండు చిరుతలు పలుచోట్ల పంజాతో భూమిపై గీరాయి. తోటలోకి వచ్చిన చిరుతలు తల్లిబిడ్డగా రిటైర్డ్ ఫారెస్ట్ అధికారి నర్సయ్య తెలిపారు. కొద్దిరోజుల కిందట ఒక చిరుత తోటలోని నీటికుంటలో పడిపోయింది. పైకి రావడానికి కుంట ప్లాస్టిక్ కవర్‌ను చింపి వేసింది. చిరుతల సంచారం పెరగడంతో శంకరాయపల్లి, తండావాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిరుతలను పట్టుకునేందుకు తోటలో బోన్ ఏర్పాటు చేస్తామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

చిరుత దాడిలో ఆవు, మేక మృతి

నవాబుపేట (జడ్చర్ల): మండలంలోని చాలకలపల్లి పంచాయతీ నీర్‌సాబ్‌తండాలో శనివారం అడవిలో మేత మేస్తున్న ఆవు, మేకను చిరుత దాడి చేసి చంపేసిందని రైతు ధర్మానాయక్ తెలిపారు. శనివారం మేతకు వెళ్లిన పశువులలో రెండు కనిపించలేదని.. ఆదివారం అడవిలో వెతకగా.. చిరుత దాడిలో మృతి చెందాయని పేర్కొన్నారు. చిరుతల బారి నుంచి తమ పశువులను కాపాడాలని గ్రామరైతులు అటవీ శాఖాధికారులను కోరారు. కాగా చిరుత దాడి చేసిన ఘటన చాకలపల్లి శివారులో రెండు నెలలో ఇది మూడోది కావడం విశేషం.

సంగంబండ కాల్వలో చేపపిల్లల మృతి



సంగంబండ కాల్వలో మృతిచెందిన చేపలను పరిశీలిస్తున్న మత్స్యకారులు

మక్తల్: సంగంబండ రిజర్వాయర్ కాల్వలో నీరు లేకపోవడంతో దాదాపు 5 లక్షల చేపపిల్లలకు ఆక్సిజన్ లేకపోవడంతో ఆదివారం మృతిచెందాయి. సంగంబండ రిజర్వాయర్‌లో శ్రీగంగాభవాని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మల్లేపల్లి, నేరేడ్గం, ఉజ్జెల్లి, మాద్వార్, సోమేశ్వర్‌బండ గ్రామాల మత్స్యకారులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తరపున 3 లక్షలు, సొసైటీ ద్వారా 10 లక్షల చేపపిల్లలు వదిలారు. అయితే రిజర్వాయర్ నుంచి నీరు వస్తుండగా చేపపిల్లలు కొట్టుకువచ్చి కాల్వ దగ్గర ఉన్న డ్యాంలో నిలిచాయి. తర్వాత కాల్వ నుంచి వచ్చే నీరు అకస్మాత్తుగా నిలిచిపోవడంతో చేపలకు ఆక్సిజన్ అందక దాదాపు 5 లక్షల చేపపిల్లలు మృతిచెందాయి. ఆదివారం ఉదయం గుర్తించిన మత్స్యకారులు విచారం వ్యక్తం చేశారు. బతుకుదెరువు కోసం చేపపిల్లలు వదిలితే అధికారుల నిర్లక్ష్యంతో మృతిచెందాయని ఆరోపించారు. నీటి విడుదల బంద్ చేస్తామని ఇరిగేషన్ అధికారులు తమకు సమాచారం ఇచ్చి ఉంటే ఇలా జరిగేది కాదని వాపోయారు. దాదాపు 5 గ్రామాలకు చెందిన మత్స్యకారులకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం తరపున ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని కోరారు. రిజర్వాయర్ సొసైటీ చైర్మన్ రమణ, సభ్యులు మల్లేష్, నాగరాజు, రాజు, నర్సింహులు, అరవింద్, భాస్కర్, హన్మంతు, ఆశప్ప, కన్కరాజు, వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మక్తల్ మత్స్యకార సంఘం జిల్లా డైరెక్టర్ వెంకటేష, చంద్రశేఖర్, శ్రీహరి, రవి, అంజయ్య, కిష్టప్ప తదితరులు అక్కడికి వెళ్లి పరిశీలించారు.

జ్ఞానసమాజ నిర్మాణమే లక్ష్యం

- ఊరూరా అంబేద్కర్ విజ్ఞాన మందిరాలు నిర్మించాలి
- గురుకులాల కార్యదర్శి ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్
- గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో అంబేద్కర్ విజ్ఞాన మందిరాల ప్రారంభం



తాడిపర్తిలో ప్రసంగిస్తున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్



విద్యార్థినుల చేత పాఠాలు చదివిస్తూ..

గోపాల్‌పేట(వనపర్తి): జ్ఞానాన్ని అందించడానికే అంబేద్కర్ విజ్ఞాన మందిరాలు(గ్రంథాయాలు) ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్ చెప్పారు. ఆదివారం గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లోని నాగపూర్, చెన్నారం, పొల్కెపహడ్, చెన్నూరు, తాడిపర్తి, నర్సింగాయపల్లి గ్రా మాల్లో స్వేరోస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విజ్ఞాన మందిరాలను ఆయన ప్రారంభించారు. ఈ సం దర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా హాజరైన ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే ఇంగ్లిష్ నేర్చుకోవాలన్నా రు. రానున్న పోటీ ప్రపంచంలో ఇంగ్లిష్ వస్తేనే మనుగడ సాధ్యమవుతుందన్నారు. పుట్టుకతో ఎలాగు తెలుగు మాట్లాడడం వస్తుందని, తల్లిపాలతో ఇంగ్లిష్ నేర్పిస్తే అంబేద్కర్ కళలుకన్న సమాజం ఏర్పడుతుందన్నారు. పిల్లల చేతుల్లో పెట్టాల్సింది సెల్‌ఫోన్లు కాదని అంబేద్కర్ జీవితచరిత్ర ఉండాలన్నారు.

మహనీయుల చరిత్ర తెలుసుకోవాలి..

ప్రతి ఒక్క ఇంట్లో అంబేద్కర్, సావిత్రిబాయి పూలే చిత్రపటాలను ఉండాలన్నారు. వీరి జీవిత చరిత్ర తెలుసుకుంటే జ్ఞానవంతులు అవుతారన్నారు. తాను తెలుసుకునందుకే ఈ స్థాయిలో ఉన్నానన్నారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన మందిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోస్ లక్ష్యమన్నారు. గ్రామం నుంచి ఖండాంతారాలకు పయచింనపుడే వ్యక్తి అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో స్వేరోస్ సెంట్రల్ కమిటీ సభ్యుడు సోలపోగుల స్వాములు, రాష్ట్ర కార్యదర్శి తోకల కృష్ణయ్య స్వేరో, జిల్లా కమిటీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు గోపాల్, బీజేహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సిరిగిరి మన్నెం తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో గ్రంథాలయాలు ప్రారంభం

బుద్దారంగండిలో నిర్వహిస్తున్న గోపాల్‌పేట, పెద్దమందడి సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాలల్లో ఆదివారం గ్రంథాలయాలను గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. మొదటిసారి పాఠశాలను సందర్శించిన ఆయనకు పలువురు విద్యార్థినులు పూలబొకేలు అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం లైబ్రరీలో విద్యార్థినులతో ఇంగ్లిష్ పత్రికలు, పుస్తకాలు చదవించి విద్యాసామర్థ్యాలను పరీక్షించారు. పర్వతారోహణం చేసిన విద్యార్థినులను ఆదర్శంగా తీసుకుని గొప్పగా రాణించాలని ఆకాంక్షించారు. పాఠశాలల్లో నెలకొన్న తాగునీటి సమస్యను విద్యార్థినులు ప్రవీణ్‌కుమార్ దృష్టికి తెచ్చారు. నీటిసమస్య తీవ్రంగా ఉందని, ఎలాగైనా తీర్చాలని కోరారు. దీనిపై ఆయన పాఠశాలల ప్రిన్సిపల్స్ దస్తగిరి, కవితా స్రవంతితో మాట్లాడారు.

మోయినొద్దౌలా టోర్నీకి జిల్లా క్రీడాకారులు



క్రీడాకారులను సన్మానిస్తున్న ఎండీసీఏ ప్రతినిధులు

మహబూబ్‌నగర్ క్రీడలు: ప్రతిష్టాత్మక మోయినొద్దౌలా క్రికెట్ టో ర్నీకి ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు క్రికెట్ ఆణిముత్యాలు ఎంపికయ్యారు. 8 ఏళ్ల తర్వాత మోయినొద్దౌలా టోర్నీని నిర్వహిస్తున్నారు. ఈ ప్రధాన టోర్నీకి షాకీర్‌ఖాన్ (మహబూబ్‌నగర్), మహ్మద్ ఖయ్యుం (గద్వాల)లో ఇటీవలే జరిగిన అండర్–23 టూడేస్ లీగ్ మ్యాచ్‌లో సత్తాచాటి తెలంగాణ కంబైన్డ్ జట్టుకు ఎంపికయ్యారు. ఈ టోర్నీలో కంబైన్డ్ జట్టుకు షాకీర్‌ఖాన్ కీపర్‌గా, మహ్మద్ ఖయ్యుం ఆల్‌రౌండర్‌గా ఆడనున్నారు. ఈ టోర్నీలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన జట్లు పాల్గొంటున్నాయి. ఈ టోర్నీలో అంతర్జాతీయ క్రీడాకారులు అంబటి రాయుడు, ప్రజ్ఞాఓజా, గంభీర్‌లతోపాటు 12 నుంచి 15 మంది ఐపీఎల్ క్రీడాకారులు ఆడుతున్నారు.

ఎండీసీఏ ప్రతినిధుల ఘన సన్మానం

మోయినొద్దౌలా క్రికెట్ టోర్నీకి ఎంపికైన షాకీర్‌ఖాన్, మహ్మద్ ఖయ్యుంను ఆదివారం స్థానిక ఎండీసీఏ కార్యాలయంలో ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఎండీసీఏ కోశాధికారి ఉదేశ్‌యాదవ్, ప్రతి నిధులు సురేష్‌కుమార్, క్రిష్ణమూర్తి, కోచ్‌లు అబ్దుల్లా, గోపాలకృష్ణ, ముఖ్తార్‌అలీ పాల్గొన్నారు.

ఆట జాతీయ అవార్డుకు ఎంపిక

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: గతేడాది పదవ తరగతి వార్షికపరీక్షల్లో కొల్లాపూర్ బాలికల ఉన్నత పాఠశాలలో ఐదుగురు విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించారు. వారి విజయానికి కృషిచేసిన తెలుగు ఉపాధ్యాయినులు వసంత లీల ఆట జాతీయ అవార్డుకు ఎంపికైనట్లు హెచ్‌ఎం మున్వర్‌సుల్తానా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు పదికి పది పాయింట్లు సాధించడంతో ఉపాధ్యాయులు వరలక్ష్మి సైతం ఎంపికైనట్లు ఆ పాఠశాల హెచ్‌ఎం ధనుంజయ పేర్కొన్నారు. వీరిద్దరు అక్టోబర్ 8న భద్రాచలంలో జరిగే ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో అవార్డులు స్వీకరించనున్నట్లు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు.

కవులు కాలానికి జవసత్వాలు

రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ నందిని సిధారెడ్డి



మాట్లాడుతున్న నందిని సిధారెడ్డి

కందనూలు (నాగర్ కర్నూల్): కవులు కాలానికి జవసత్వాలు అని, వారి నుంచి జాలు వారే ప్రతి అక్షరం అమృత బిందువై కలకాలం ఉండిపోతాయని రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్, కవి నందిని సిధారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఎన్ రెడ్డి సేవ సదన్‌లో తెలంగాణ జాగృతి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కవుల సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఉత్తమ కవితలు, తెలంగాణ నేపథ్యం అనే అంశంపై నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి సన్మానం, ప్రశంస పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ జాగృతి ఒక మంచి కార్యక్రమం ద్వారా కవులను సమాజానికి పరిచయం చేసేవిధంగా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కవి కపిళావాయి లింగంమూర్తి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ కవులను వెలుగులోకి తెచ్చేలా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామం అన్నారు. జిల్లా కన్వీనర్ పావని మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో సుమారు 101 మంది కవులు పాల్గొన్నారని చెప్పారు. అనంతరం ప్రముఖ కవి కపిళావాయికి సన్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నవీన చారి, జిల్లా సాహిత్యం కన్వీనర్ వేముల నారాయణ, మోహన్, స్వాతి రెడ్డి, ధర్మారాజు, విజితారెడ్డి, గణేష్, గోరటి రామకృష్ణ, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

నిర్వాసితులను ఆదుకోవాలి

పెంట్లవెల్లి (కొల్లాపూర్): శ్రీశైలం నిర్వాసితులను ఆదుకోవాలని తెలంగాణ నవ నిర్మాణ వేదిక గౌరవ అధ్యక్షుడు మురళీధర్‌గుప్తా అన్నారు. ఆదివారం మండల పరి ధిలోని మల్లేశ్వరంలో గ్రామస్తులతో ముచ్చటించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982లో శ్రీశైలం ప్రాజెక్టులో భాగంగా ముంపునకు గురైన 67 గ్రామాలు, 11వేల పైచిలుకు కుటుంబాలు సర్వం కోల్పోయినా ఇంత వరకు వారికి ఎలాంటి న్యాయం జరగలేదని, ఈ మధ్యనే అరుణాచల్ ప్రదేశ్‌లో 1962 ఇండియా–చైనా యుద్ధంలో సర్వం కోల్పోయిన ఐదు జిల్లాలకు, చుట్టుపక్కల పది జిల్లాల్లోని నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3వేల కోట్లు కేటాయించాయని, ఇక్కడ మా త్రం నీటి ముంపు నిర్వాసితులు ఎంత పోరాటం చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. 67 గ్రామాలకు చెందిన కుటుంబాల ప్రజలు ఇంటికో ఉద్యో గం ఇవ్వాలని, ఒక్కొక్కరికి రూ.10లక్షలు చెల్లించా లని, లేదంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చేలా 67 గ్రామాల ప్రజలు కొల్లాపూర్ నుంచి బహిరంగ సభగా హైదరాబాద్ చేరుకుం టామన్నారు. కార్యక్రమంలో ఖాజామైనోద్దీన్, మల్లేశ్వరం గ్రామస్తులు వెంకటేశ్వర్లు, విష్ణు, కుర్మయ్య పాల్గొన్నారు.

అ‘పూర్వ’ విద్యార్థుల సమ్మేళనం

అచ్చంపేట రూరల్: వారంతా ప్రభుత్వరంగంలో వివిధ శాఖలో పనిచేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులు. అయితే వారంతా ఒకప్పటి పూర్వ విద్యార్థులు. 52ఏళ్ల తర్వాత వారంతా కలిశారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన వారు ఎంతో మందిని ప్రయోజకులను చేశారు. అయినా ఇంకా ఏదో ఓ కోశాన సమాజ సేవ చేయాలనే తలంపు వారికుంది. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని రెడ్డి సేవా సమితి భవనంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 1964–65 విద్యాసంవత్సరంలో జెడ్పీహెచ్ఎస్ అచ్చంపేటలో హెచ్‌ఎస్‌సీ చదివారు. కలుసుకున్న 25 మందిలో ఎక్కువశాతం ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగిన వారే ఉన్నారు. అనంతరం వారి గురువులను సన్మానించారు. వారి మిత్రుడు జాహంగీర్ కుమార్తె ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రూ. లక్ష సాయం చేయడానికి సమావేశంలో తీర్మానించారు. నేటి యువతకు ఆదర్శప్రాయులుగా, మార్గదర్శకులుగా నిలుస్తున్నారు. పూర్వ విద్యార్థులు సుదర్శన్,డాక్టర్‌బాల్‌నారాయణ, లక్ష్మినారాయణ, పర్వత్‌రెడ్డి, షేక్‌హుస్సేన్, రాములు, నారాయణ, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

జూరాలకు కొనసాగుతున్న వరద

ధరూరు (గద్వాల): ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లోలు కొనసాగుతున్న ట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ఆదివారం ప్రాజెక్టుకు 2052 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా జూరాల ఆయకట్టు రైతులకు సాగునీటి నిమిత్తం ఎడమ కాల్వ ద్వారా 1490, కుడి కాల్వ ద్వారా 980 క్యూ సెక్కులతో పాటు సమాంతర కాల్వ ద్వారా 45 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 2573 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 9.66 టీఎంసీలు కాగా ప్రస్తుతం 6.16 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు నీటిమట్టం 129.72 టీఎం సీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 125.47 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టుకు ఎలాంటి ఇన్‌ఫ్లో లేవు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 37.64 టీఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 30. 65 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ ప్రాజెక్టుకు 27, 600 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా 229 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

హలో సాక్షి..
వనపర్తి : 9553955698,
వనపర్తి టౌన్ : 9010237295,
వనపర్తి రూరల్ : 9441088812,
విద్యావిభాగం : 9705347053,
వనపర్తి క్రైం : 9985777608,
పానగల్ : 9705347058,
గోపాల్‌పేట : 9494017672,
ఖిల్లాఘనపురం : 9959030404,
పెబ్బేరు : 9948007092,
చిన్నంబావి : 8186083061,
రేవల్లి : 9705347054



మరమ్మతు చేయండి

వీపనగండ్ల: బొల్లారంలోని బీసీ కాలనీలో ఉన్న చేతిపంపు బోరు నాలుగు నెలల క్రితం చెడిపోయింది. దీంతో కాలనీలో తాగునీటి సమస్య తలెత్తింది. అధికారులు స్పందించి పాడైపోయిన చేతిపంపును రిపేరు చేయించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9553955698

గురుకులంలో అవస్థలు

- ఆరుబయటే విద్యార్థుల స్నానాలు
- అరకొర గదులు.. సిలిండర్ల వద్దే పాఠాలు
- అపరిశుభ్ర పరిసరాలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

వీపనగండ్ల: విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోంది. అధికారుల నిర్లక్ష్యం.. ప్రజాప్రతినిధులు పట్టింపులేనితనంతో ప్రభుత్వ ఆశయం నీరుగారిపోతోంది.



ఆరుబయటే స్నానాలు చేస్తున్న విద్యార్థులు



సిలిండర్లమధ్యే విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు

విద్యార్థుల అవస్థలు

రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల క్రితం మండల కేంద్రంలో ఎస్సీ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసింది. 240 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందులో వసతులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. స్నానాలు గదులు లేక ఆరు బయటే స్నానాలచరిస్తున్నారు. మరుగుదొడ్ల తిప్పలు యథావిధి. అదనపు తరగతి గదులు లేక సిలిండర్లు నిల్వ ఉంచే గదిలోనే చదువుకుంటున్నారు.

సరిపడని తరగతి గదులు

గురుకుల పాఠశాలలో 5,6,7వ తరగతులగాను మొత్తం 240 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. కేవలం ఆరు గదులే ఉండటంతో వాటిలోనే పెట్టెలు దాచుకోవడం, నిద్రిస్తున్నారు. మూడు మరుగుదొడ్లకుగాను రెండే వినియోగంలో ఉన్నాయి. దీంతో విద్యార్థులు మలమూత్ర విసర్జనకు బహిర్భూమికి వెళ్తున్నారు. ఇక పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో ఈగలు, దోమల కాటుకు గురవుతున్నామని విద్యార్థులు వాపోతున్నారు.

స్థలం కేటాయించినా..

మండల కేంద్రంలోని సర్వేనం. 109లో గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి 6 ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఆస్థలంలో రూ.20 కోట్లతో భవన నిర్మాణ పనులు చేపడతామని అధికారులు ప్రకటనలు చేశారు. ఇప్పటి వరకు ఆ ఊసే లేదు. ఇదేమని అడిగితే జిల్లా వ్యాప్తంగా టెండర్లు జరిగాయని, త్వరలో నిర్మాణ పనులు చేపడతారని సంబంధిత అధికారులు వాపోతున్నారు.

తాత్కాలిక షెడ్లకు నిధుల మంజూరు

విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై పత్రికల్లో వచ్చిన కథనాలకు స్పందించిన రీజినల్ కోఆర్డినేటర్ లారెన్స్ రాణి తాత్కాలిక షెడ్ల ఏర్పాటు కోసం రూ.16 లక్షలు మంజూరు చేశామని, మూడు నెలల్లో పనులు పూర్తవుతాయని చెప్పారు. కానీ నేటికీ పనులు చేపట్టలేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

వర్షం వస్తే భయమేస్తుంది



వర్షం వస్తే గదుల్లోకి నీరు చేరుతుంది. ఆ రోజు వరండాలోనే నిద్రించాల్సి వస్తోంది. వర్షమంటేనే భయమేస్తోంది. అధికారులు స్పందించి మా సమస్యను తీర్చాలి.

– బి.భరత్, విద్యార్థి, 6వ తరగతి

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా



గురుకుల పాఠశాలలో గదులకొరత, మూత్రశాలలు తదితర అంశాలపై నివేదికలను జిల్లా అధికారులకు పంపాం. ఉన్న గదుల్లోనే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నాం. నూతనంగా భవనాన్ని నిర్మిస్తే పూర్తిస్థాయిలో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుంది.

– రాజారావు, ప్రిన్సిపాల్, ఎస్సీ గురుకుల పాఠశాల, వీపనగండ్ల

న్యూస్ బాక్స్

డైరెక్టర్‌గా ఎదగాలి



షార్ట్ ఫిల్మ్ విడుదల చేస్తున్న కృష్ణయ్య

ఖిల్లాఘనపురం: షార్ట్ ఫిలిమ్స్ తీస్తూ ప్రతిభ కనబరుస్తున్న పాండును ఉన్నతస్థాయికి చేరుకోవాలని వనపర్తి మార్కెట్ కమిటీ సభ్యుడు కృష్ణయ్య ఆకాంక్షించారు. మండలానికి చెందిన యువకులతో కలిసి పాండు 'బిగ్ బాస్ విత్ విలేజర్స్' అనే షార్ట్ ఫిలింను తన డైరెక్షన్‌లో చిత్రీకరించారని, ఆ ఫిల్మ్ ఆదివారం కృష్ణయ్య చేతులమీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షార్ట్ ఫిలింలో యువకులు కరుణాకర్, రాఘవేందర్, కిరణ్, మధుసాగర్, వెంకట్, సంతోష్ కుమార్ వివిధ పాత్రల్లో నటించి ప్రతిభ కనబరిచారన్నారు.

బెస్తగేరిలో గ్రంథాలయం ఏర్పాటు



గ్రంథాలయ నిర్వహణ పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మండల ప్రముఖ్

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బెస్తగేరిలో ఆదివారం సేవాభారతి ఆధ్వర్యంలో మినీ గ్రంథాలయం ఏర్పాటు చేశామని ఆర్ఎస్ఎస్ మండల ప్రముఖ్ భాస్కర్ తెలిపారు. గ్రంథాలయంలో దేశభక్తి, విజ్ఞానం, ఆధ్యాత్మికం తదితర పుస్తకాలు అందుబాటులో ఉంచామని, విద్యార్థులు కావలిసిన పుస్తకాన్ని తీసుకెళ్లి చదివిన తరువాత తిరిగి ఇచ్చి మరో పుస్తకాన్ని తీసుకెళ్లేలా అవగాహన కల్పించామన్నారు.

విజేతలకు అభినందన



కరాటేలో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న సర్పంచ్

గోపాల్‌పేట: కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులను ఆదివారం మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు అభినందించారు. శనివారం జడ్చర్లలో జరిగిన సీఎల్ఆర్ 2వ జాతీయ స్థాయి కరాటే కుంగ్‌ఫూ పోటీల్లో గోపాల్‌పేట, రేవల్లి మండలాల నుంచి ఏడుగురు న్యూమాంక్స్ కుంగ్‌ఫూ విద్యార్థులు పాల్గొన్నారు. బుద్దారం గ్రామానికి చెందిన ఎండి. సల్మాన్, ప్రవీణ్ స్పెరింగ్‌లో, నిరీక్షకుమార్ కటాస్‌లో బంగారు పతకాలు సాధించారు. ప్రశాంత్, పవన్‌లు బ్రౌంజ్ మెడల్ దక్కించుకున్నారు. చీర్కపల్లికి చెందిన బాలపీరు, ఓంకార్‌లు స్పెరింగ్‌లో బంగారు పతకాలు సాధించారు. పతకాలు సాధించిన విద్యార్థులతో పాటు శిక్షణ ఇచ్చిన మాస్టర్లు సురేందర్, నిఖిల్, మైత్రి, ఉదయ్‌కుమార్, రాజులను గోపాల్‌పేట సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ సభ్యురాలు సరళమ్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

లోకల్ వాయిస్

అదనపు బస్సులు నడపాలి



వీపనగండ్ల: మా గ్రామాన్ని నూతనంగా వీపనగండ్ల మండలంలో విలీ నం చేసిన అధికారులు బస్సు వసతుల గురించి పట్టించుకోవడంలేదు. కొర్లకుంట, బొల్లారం గ్రామాలకు వేళలకు బస్సు సర్వీసులు నడపడంలేదు. ఆర్టీసీ అధికారులు స్పందించి అదనపు బస్సులు నడపాలి. –శివ, బొల్లారం

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి



గ్రామంలోని నీటి ట్యాంకుల వద్ద వృథా అవుతున్న నీరు నిల్వ ఉంటుండటంతో మురికికుంటలు ఏర్పడుతున్నాయి. దీంతో దోమలు వృద్ధి చెంది పరిసర కాలనీ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. వెంటనే డ్రెయినేజీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, పారిశుద్ధ్య పనులు చేపట్టాలి. – లోకేశ్, గోపల్‌దిన్నె

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు
మహబూబ్‌నగర్
వాతావరణం
వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
గరిష్ఠం కనిష్ఠం
28.2°/24.0°
26.0°/22.5

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు



మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2



కాండం తొలిచేస్తోంది



- వరి, మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు ఉధృతి
- వరిలో 10 కిలోల కార్బోప్యూరాన్ 3జీ గుళికలతో నివారణ
- మొక్కజొన్నలో మోనో్క్రోటోపాస్ లేదా క్లోరాంట్రానిలిప్రోల్‌తో సస్యరక్షణ
- పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు కాండానికి మందు పూసే పద్ధతి ఉత్తమం
- సోయాచిక్కుడులో ఆకుగూడు పురుగు నివారణకు క్వినాల్‌ఫాస్ పిచికారీ

ఈ వారం వ్యవసాయ సూచనలు

వరిలో కాండంతొలుచు పురుగు : పిలకలు వేసే దశలో ఉన్న వరి పంటను కాండం తొలుచు పురుగు ఆశించడం వలన మొవ్వు చనిపోయి కంకి ఏర్పడదు.

➡ ఈ పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరాకు 4- 5 లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసి ప్రతి వారానికి బుట్టకు 25- 30 మగ రెక్కల పురుగులు గమనించినప్పుడు లేదా చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గుడ్ల సముదాయం లేదా 10 శాతం చచ్చిన మొవ్వులు గమనించినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

➡ ప్రధాన పొలంలో ఈ పురుగు సమస్యను తగ్గించడానికి ఎకరానికి 10 కిలోల కార్బోప్యూరాన్ 3జీ గుళికలు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్న పంటలో..

➡ ప్రస్తుతం పూత దశలో ఉన్న మొక్కజొన్నను కాండం తొలుచు పురుగు ఆశించి నష్టపరచడం గమనించడం జరిగింది.



➡ ఈ పురుగు ఆశించడం వలన విచ్చిన ఆకులపై రంధ్రాలు వరుస క్రమంలో గమనించవచ్చు. లార్వాలు ఎదిగే అంకురాన్ని తినడం వలన మొవ్వు చనిపోయి గొడ్డు మొక్కగా ఏర్పడును (డెడ్ హార్ట్).

➡ కాండం తొలుచు పురుగు నివారణకు మోనో్క్రోటోఫాస్ 1.6 మి.లీ. లేక క్లోరాంట్రానిలిప్రోల్ 20 ఎస్‌సీ 0.3 మి.లీ. ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. 25- 30 రోజుల పైరులో కార్బోప్యూరాన్ 3జీ గుళికలను ఎకరానికి 3 కిలోలు ఆకుల సుడులలో వేయాలి.

పత్తికి సూచనలు..

➡ నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది.

➡ రసం పీల్చే పురుగుల నివారణకు తొలిదశలో విచ్చలవిడిగా రసాయన మందులను పిచికారి చేయకుండా కాండానికి మందు పూసే పద్ధతిని పాటించాలి.

➡ కాండానికి మందు పూత మూడుసార్లు అనగా 30, 40 రోజులలో మోనో్క్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో, 60 రోజుల వయసులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో పూయాలి.

➡ కలుపు మొక్కలు ముఖ్యంగా వయ్యారి భామ, తుత్తురుబెండ లాంటి కలుపు మొక్కలు చేను చుట్టూ పెరగకుండా జాగ్రత్త పడాలి.

➡ తెల్లదోమ నివారణకు మందుల పిచికారితోపాటు మార్కెట్‌లో లభించే పసుపు రంగు జిగురు పూసిన అట్టలను (ఎల్లోస్టికీ ట్రాప్స్) ఎకరానికి 10 చొప్పున అమరిస్తే తెల్లదోమలు ఆకర్షించబడి జిగురుకు అంటుకొని చనిపోతాయి.

➡ ఒకే గ్రూపునకు చెందిన పురుగు మందులను వెంట వెంటనే పిచికారి చేయకుండా.. వేర్వేరు గ్రూపులకు సంబంధించిన పురుగు మందులను మార్చి మార్చి పిచికారీ చేయాలి.

సోయాచిక్కుడులో..

ఆకుముడత, ఆకుగూడు పురుగు : ఈ పురుగులు ఆకుల అంచులను లేదా ఆకులను కలిపి గూడు కట్టుకొని ఆకులలోని పత్రహరితాన్ని గీకి తింటాయి. దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

సోయాచిక్కుడులో కాండం తొలిచే ఈగ..

➡ ఆలస్యంగా విత్తిన సోయాచిక్కుడులో కాండం తొలిచే ఈగ ఆశించి నష్టపరుస్తుంది.

➡ ఈ పురుగు యొక్క తల్లి పురుగులు లేత ఆకులపై చిన్న గుంటలు వేసి గుడ్లను పెడతాయి.

➡ గుడ్ల నుంచి వెలువడిన లార్వాలు కాండం లోపలికి చేరి తినడం వలన మొక్కలు వడలిపోయి పూర్తిగా ఎండిపోతాయి.

➡ దీని నివారణకు ఎసిఫేట్ 1.5. గ్రాములు లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మిల్లీలీటర్లు + డైక్లోరోవాస్ 1 మిల్లీలీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ఎకరాకు కార్బోప్యూరాన్ 3జీ గుళికలు 5 కిలోలు వేసుకోవాలి.

– విస్తరణ సంచాలకులు, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు
సేవలు		
సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ	:	విశేష పూజ





చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	132	155

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు

కావద్దు విషాదం..!

వినాయక చవితికి పోలీసుల సూచనలు

- వారం రోజులపాటు కొనసాగనున్న ఉత్సవాలు
- ఈ నెల 25 నుంచి 30 వరకు ప్రత్యేక పూజలు
- మండపాల ఏర్పాటు సమయంలో జాగ్రత్తలు..

మహబూబ్‌నగర్ క్రైం: వినాయక చవితి అంటే వారంరోజుల ముందు నుంచి ఆధ్యాత్మిక సందడి కనిపిస్తుంది. గల్లీగల్లీలోనూ గణనాథులు వెలుస్తుంటారు. మండపాల వద్ద నవరాత్రులు నిత్య పూజలతో భక్తిపారవశ్యం నెలకొంటుంది. ఈ నెల 25 నుంచి 30 వరకు ఉమ్మడి జిల్లాలో ఘనంగా గణనాథుడి ఉత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో విగ్రహ మండపాల ఏర్పాటు, విగ్రహాల ఊరేగింపు, నిమజ్జనం చేసే సందర్భంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. నిర్వాహకులు ఎలా వ్యవహరించాలి.. తదితర అంశాలపై 'సాక్షి' ప్రత్యేక కథనం..



కరపత్రం విడుదల చేస్తున్న పోలీసులు (ఫైల్)



మండపాల నిర్మాణంలో..

గణనాథులు కొలువుదీరేందుకు ఏర్పాటు చేసే మండపాలు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలి. నిర్మాణానికి ఉపయోగించే కర్రలు, సామగ్రి నాణ్యమైనవి వాడాలి. ఇలా చేయడం ద్వారా గాలి దుమారం వచ్చినప్పుడు అవి పడిపోకుండా ఉంటాయి. గణనాథుడి వద్ద దీపాలు వెలిగిస్తుంటారు. వాటి దగ్గరలో అగ్నికి అంటుకునే సామగ్రి (వస్త్రాలు, పూలదండలు, అలంకరణ సామగ్రి, పెట్రోల్, కిరోసిన్, గ్యాస్ లాంటివి.) ఉంచకూడదు. రహదారికి అడ్డంగా మండపాలను ఏర్పాటు చేయొద్దు. ఇలా చేస్తే వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. ఖాళీ స్థలంలో యజమానుల అనుమతి తీసుకొని విగ్రహాలను ఏర్పాటు చేయాలి.

అప్రమత్తతే ముఖ్యం..

పట్టణ గణేష్ ఉత్సవాలంటే సామూహిక వేడుకలు.. సాయంత్రం అయిందంటే మండపాల వద్ద భక్తులు గణనాథుడిని దర్శనం కోసం బారులుతీరిన దృశ్యాలు కనిపిస్తుంటాయి. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో చోరీలు జరిగే అవకాశం ఉంటుంది. వీరిపై నిర్వాహకులు ఓ కన్నేసి ఉంచాలి. ఏదైనా అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారమివ్వాలి. వీలైతే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే మంచిది.

ఖర్చులు తగ్గిస్తే మేలు..

వినాయక చవితి వచ్చిందంటే పిల్లలు, యువతకు పట్టలేనంత ఉత్సాహం .. పెద్దలకూ ఈ వేడుకలంటే ఇష్టమే. ఈ సమయంలో నిర్వాహకులు చందాలు వసూలు చేస్తుంటారు. డిమాండ్ అంటూ లేకుండా భక్తులు ఇచ్చింది తీసుకెళ్లడం అందరికీ శ్రేయస్కరం. అలంకరణకు అధికంగా ఖర్చు చేయడం కంటే అన్నదానాలు, పిల్లలకు వినోద కార్యక్రమాలు నిర్వహించడం ఉత్తమం.

విద్యుత్ ప్రమాదాలకు దూరంగా..

చాలా మండపాల్లో విద్యుత్ కనెక్షన్లు అనధికారంగా తీసుకుంటుంటారు. ఇక్కడే ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. అధికారిక కనెక్షన్ అయితే విద్యుత్ సిబ్బంది వచ్చి పరిశీలించి ప్రమాదాలకు అవకాశం లేకుండా వైరింగ్ వంటివి అన్ని సక్రమంగా ఉంటే కనెక్షన్ మంజూరు చేస్తారు. ఇది భద్రతకు భరోసా ఇస్తుంది. కానీ అనధికార కనెక్షన్లతో స్తంభాలకు తీగలు వేయడం.. అవి వదులుగా ఉండటం, వర్షం పడనప్పుడు విద్యుదాఘాతాలతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మండపాలను విద్యుత్ తీగల కింద ఏర్పాటు చేయొద్దు. అలాంటి పరిస్థితి ఉంటే విగ్రహాలను వాహనాల్లోంచి దించేటప్పుడు, మండపంలో ప్రతిష్ఠించేటప్పుడు చుట్టుపక్కల పైభాగంలో పరిశీలించి కదల్చడం మేలు. మండపాల్లో వాడే విద్యుత్ తీగలు అతుకులు లేకుండా చూసుకోవాలి. విద్యుత్ అలంకరణల వద్దకు పిల్లలు వెళ్లకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి. అత్యవసరం పరిస్థితుల్లో 100, 108 నంబర్లకు ఫోన్ చేసే విధంగా భక్తులకు అవగాహన కల్పించాలి.

భక్తికే ప్రాధాన్యం..

పాఠశాలలు, కళాశాల ల సమీపంలో ఉండే మండపాల వద్ద శబ్దం లేకుండా చూసుకోవాలి. కొంద రు మండపాల వద్ద రోజంతా మైకల ద్వారా పాటలతో హోరెత్తిస్తుంటారు. ఇలాంటివి పక్క వారి ప్రశాంతతను భగ్నం చేస్తాయి. సాధ్యమైనంత వరకు శబ్ద కాలుష్యం లేకుండా చూసుకోవాలి. నిమజ్జనం సమయంలోనూ మద్యం తాగడం, మండపం ఆవరణలో పేకాట ఆడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలి. ఈ విషయంలో కచ్చితంగా నిబంధనలు పాటించేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలి.

'బంగారు గట్టు'ను నిర్మించుకుందాం

రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్


కళాశాల ఆవరణలో మొక్క నాటుతున్న ఆంజనేయులుగౌడ్ తదితరులు

గట్టు (గద్వాల): సామాజిక, ఆర్థిక, విద్యాపరంగా వెనుకబాటుతనంతో సతమతమవుతున్న గట్టు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి వైపు నడిపించి.. పూర్వం నాటి బంగారు గట్టుగా మార్చుకుందామని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు ఆంజనేయులుగౌడ్ విద్యావంతులు, యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం గట్టులో విద్యావంతుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గట్టు మండల అక్షరాస్యత అభివృద్ధిపై నిర్వహించిన సెమినార్‌కు ముఖ్య అతిథులుగా ఆంజనేయులుగౌడ్, పాలమూరు యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ గట్టు విద్యాభివృద్ధి పేరుతో చేపట్టిన సంక్షేమ పథకాలు ఎందుకూ పనికి రాకుండా పోయాయన్నారు. ఈ ప్రాంత సాగునీటి అవసరాలను తీర్చే గట్టు ఎత్తిపోతల పథకం డీపీఆర్ పూర్తి చేసుకుందని, త్వరలోనే ఈ పథకాన్ని ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గట్టు ప్రాంత అభివృద్ధి విద్యతోనే సాధ్యమన్నారు. గట్టు ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని, దీనికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యావంతులు, ఉపాధ్యాయులు గట్టు అక్షరాస్యత అభివృద్ధిపై సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్‌రెడ్డి, నడిగడ్డ సోషల్ ఫోరం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, విద్యావంతుల ఐక్యవేదిక కన్వీనర్ రాజుసాగర్, గ్రామ యువకులు రమేష్, రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి


పోలీసులతో వాగ్వాదానికి దిగిన నాయకులు

నవాబుపేట (జడ్చర్ల): మండలంలోని రేకులచౌడాపూర్‌లో బీజేపీ అధ్యక్షుడు బాలస్వామిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్ రాంమోహన్ మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ భర్త, తదితరులు ఉద్దేశ పూర్వకంగానే బాలస్వామిపై దాడి చేశారని ఆరోపించారు. దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయకుండా పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2 గంటలపాటు రాస్తారోకోతో పరిస్థితి ఉద్రిక్తతకు దారితీసింది. పోలీసులు, బీజేపీ నాయకులకు మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. స్థానిక పోలీసులు నచ్చజెప్పినా వినకపోవడంతో రూరల్ సీఐ రామకృష్ణ అక్కడికి చేరుకొని వారితో మాట్లాడారు. నాయకులను స్టేషన్‌కు తీసుకువెళ్లి దాడి ఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. నాయకులు బాలస్వామి, నర్సింహా, సత్యం, నర్సింహులు, లక్ష్మణ్, రాజేష్, శ్రీను తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఐదోరోజుకు చేరిన తపాలా ఉద్యోగుల సమ్మె


సమ్మె చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

మహబూబ్‌నగర్ రూరల్: ఆల్ ఇండియా గ్రామీణ తపాలా సేవకుల సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన సమ్మె ఆదివారం నాటికి ఐదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీడీఎస్ ఉద్యోగులు జిల్లా ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట తమ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర సంఘ సహాయ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమాకాంత్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి తపాలా శాఖలో వెట్టిచాకిరి చేస్తున్న జీడీఎస్ ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించాలని, అలాగే అన్ని రకాల అలవెన్స్‌లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఐదు రోజులుగా ధర్నా చేస్తున్నా పట్టించుకోవడం లేదని, తమ డిమాండ్లను పరిష్కరించేదాకా సమ్మెను విరమించేది లేదని, సోమవారం జిల్లాకేంద్రంలో నిర్వహించే మహా ర్యాలీకి జిల్లావ్యాప్తంగా ఉన్న జీడీఎస్ ఉద్యోగులంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు రవికాంత్, వెంకటేష్, రహ్మత్ పాషా, ఆంజనేయులు, యాదయ్య, సతీష్, నాగరాజు, లక్ష్మీకాంత్, వీరేష్, రాజు, ఉమేష్ పాల్గొన్నారు.

ఉదండాపూర్ రైతాంగ సమస్యలపై మహాధర్నా


మల్లురవి

జడ్చర్ల: పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా మండలంలో నిర్మిస్తున్న ఉదండాపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామాల రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్షం ఆధ్వర్యంలో మహాధర్నా చేపడుతున్నట్లు టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లురవి తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ముంపునకు గురవుతున్న రైతాంగం ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరితే ఆయనకు తీరిక లేకపోయిందన్నారు. సీఎం కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు రైతులతో మాట్లాడేందుకు ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. స్థానిక మంత్రి లక్ష్మారెడ్డి సైతం ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు తమ భూములను ఇచ్చేందుకు సమ్మతించకపోయినా కలెక్టర్ మాత్రం అందరూ అంగీకరించారని తప్పుడు ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం పరిహారం అందజేయాలని, రిజర్వాయర్ సామర్థ్యాన్ని 8 టీఎంసీలకు కుదించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి న్యాయం చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మాలిక్ షాకీర్, నాయకులు ఆంజనేయులు, రేణుక, మినాజ్ తదితరులు పాల్గొన్నారు.

'టీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటాం'

ఖిల్లాఘనపురం (వనపర్తి): టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంకటాంపల్లిలో పార్టీ కార్యకర్త శ్రవణ్‌కుమార్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. అతనికి టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో ఇన్సూరెన్స్ డబ్బులు రూ.2 లక్షల చెక్కును ఆదివారం నిరంజన్‌రెడ్డి శ్రవణ్‌కుమార్ తండ్రి మదన్‌మోహన్‌కు అందజేశారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ..

మండలంలోని మామిడిమాడ శివారు ముందలితండాకు చెందిన మంజులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.18,500 చెక్కును నిరంజన్‌రెడ్డి అందజేశారు. మంజుల ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుంది. నిరుపేద కుటుంబానికి చెందిన మంజుల ముఖ్యమంత్రి సహాయనిధి సహాయం కోరడంతో ఆమెకు రూ.18,500 మంజూరావగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కృష్ణానాయక్, మార్కెట్ కమిటీ సభ్యులు కృష్ణయ్య, ఘనపురం సర్పంచ్ సామ్యానాయక్, నాయకులు వెంకటేశ్వర్‌రావు, నర్సింహారెడ్డి, రామాంజనేయులు, ఆంజనేయులు, విక్రం పాల్గొన్నారు.


మదన్‌మోహన్‌కు ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న నిరంజన్‌రెడ్డి

సోమవారం
ఆగస్టు | 21 | 2017 సాక్షి

వరినాట్లు వేస్తున్న కూలీలు



కరిగెట చేస్తున్న ట్రాక్టర్



కరిగెటలో గొర్రుతో చదును చేస్తున్న రైతు



జోరందుకున్న వరినాట్లు

- ♦ జూరాల నీటిరాకతో ఖరీఫ్ కళకళ
- ♦ ఆయకట్టులో విస్తృతంగా వరినాట్లు

పెబ్బేరు(కొత్తకోట): మండలంలో జూరాల, భీమా నీరు రావడంతో రైతులు పూర్తిగా వ్యవసాయ పనుల్లో మునిగిపోయారు. వ్యవసాయమే ప్రధాన ఆధారమైన మండలంలో ఖరీఫ్ సేద్యం వరినాట్లు జోరందుకున్నాయి. ఈ ఖరీఫ్ సందర్భంగా పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల్లో సూమారు 20వేల ఎకరాల వరిసాగు కానుంది. ఇప్పటికై 70శాతం పూర్తయ్యాయి. ఈ నెల చివరికల్లా పూర్తిస్థాయిలో వరినాట్లు పడనున్నాయి. ఏ గ్రామంలో చూసిన తుకాలు పెంచుకోవడం, కరిగెట్లు చేయడం తదితర పనుల్లో రైతులు, కూలీలు బిజీబిజీగా కన్పిస్తున్నారు. భీమా ఫేజ్–2 ద్వారా సాగునీరు సరఫరా ప్రారంభమైంది. అంతకుముందు జూరాల నీటితో అరకొరా ఆయకట్టే సాగుతున్న గ్రామాలకు ఇప్పుడు పూర్తిస్థాయిలో నీరందుతుంది. కంచిరావులపల్లి, తాటిపాముల, కంభాళాపూర్, నాగరాల, శ్రీరంగాపూర్, తదితర గ్రామాలకు భీమా నీరు రావడంతో ప్రస్తుతం పూర్తి ఆయకట్టుకు నీరందుతుంది. అదేవిధంగా రామన్‌పాడు మెయిన్ కెనాల్ ద్వారా నీటి విడుదల కావడంతో వైశాఖాపూర్, పెబ్బేరు, రాంపూర్, సూగూర్, రంగాపూర్, జనుంపల్లి గ్రామాలకు సాగునీరు అందుతుంది. మొత్తానికి జూరాల, భీమా, రామన్‌పాడు ప్రాజెక్టుల ద్వారా రెండు మండలాలు పూర్తిస్థాయి ఖరీఫ్‌లో వరినాట్లతో పచ్చపడుతుంది. మిగతా పదివేల ఎకరాలు సెప్టెంబర్‌లో వేరుశనగ విత్తనాలు వేసే పంట సాగు ప్రారంభమవుతుందని అధికారులు, వివిధ గ్రామాల రైతులు అంటున్నారు.

పర్యాటకం కలేనా?

జూరాల వద్ద సేదతీరేందుకు నీడకరువు

- ✷ 2007లో రూ.11.30 కోట్లు మంజూరు చేసిన వైఎస్సార్ ప్రభుత్వం
- ✷ కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో పనులు చేయని వైనం
- ✷ ఆల్మట్టి వద్ద ఆకట్టుకుంటున్న పర్యాటకం
- ✷ జూరాల పర్యాటకులపై దృష్టి సారించాలి : పలువురి విజ్ఞప్తి

జూరాల దిగువన పార్కు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతం



సాక్షి, గద్వాల: మనిషి తీరిక లేకుండా ఉంటున్న ప్రస్తుత తరుణంలో నెలకో, వారానికో ఒక్కరోజు ఎక్కడికైనా వెళ్లి సేద తీరేందుకు ఇష్టపడతారు. కానీ ప్రభుత్వం మాత్రం మినీ ట్యాంక్‌బండ్లకు ఇస్తున్న ప్రాధాన్యం పెద్ద ప్రాజెక్టు, ఎత్తిపోతల పథకాల వద్ద మాత్రం పర్యాటకం అభివృద్ధి చేయడం లేదు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు వరప్రదాయినిగా ఉన్న జూరాల ప్రాజెక్టుకు నిత్యం పర్యాటకులు వస్తూనే ఉంటారు. సెలవు దినాలలో అయితే వందల సంఖ్యలో వస్తుంటారు. ప్రాజెక్టు పూర్తిగా నిండి గేట్లు ఎత్తిన సమయంలో వేలసంఖ్యలో ప్రజలు వచ్చిన సందర్భాలు ఉన్నాయి. కానీ అక్కడికి వచ్చిన వారికి కనీసం కూర్చోవడానికి, సేద తీరేందుకు కనీసం ఒక్క పార్కు కూడా లేకపోవడం విస్మయానికి గురి చేస్తోంది. ప్రాజెక్టు డిజైన్‌లోనే పార్కుల ఏర్పాటు చేయాలని ఉన్నప్పటికీ వాటిని ఏర్పాటు చేయకపోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి అద్ధంపడుతుంది. 2007లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పర్యాటక రంగం అభివృద్ధికి నిధులు కేటాయించినప్పటికీ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల అది ముందుకు కదలలేదు. కాని కర్ణాటక ప్రభుత్వం ప్రాజెక్టులపై, పర్యాటకం ఎంత దృష్టి సారిస్తుందనేది జూరాల ఎగువన ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు వద్ద పర్యాటక అభివృద్ధిని చూస్తే అర్థం అవుతుంది. ప్రాజెక్టు వద్ద ఎక్కడ చూసినా పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన వాతావరణం కనిపిస్తుంది. మూడేళ్లలో తెలంగాణ ప్రభుత్వం కూడా జూరాల వద్ద పర్యాటకం అభివృద్ధిపై దృష్టి సారించలేదు. దీంతో ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఆహ్లాదాన్ని పంచలేని పరిస్థితి నెలకొంది.



జూరాలను సందర్శించేందుకు వచ్చిన పర్యాటకులు

జూరాల పర్యాటకంపై నిర్లక్ష్యం

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద దిగువ వంతెన, పర్యాటకం అభివృద్ధిపై ప్రభుత్వాలు ఎలాంటి దృష్టి సారించలేదనే చెప్పాలి. ప్రాజెక్టు సందర్శనకు వివిధ ప్రాంతాల నుంచి నిత్యం వందల సంఖ్యలో పర్యాటకులు వస్తున్నప్పటికీ వారికి ఆహ్లాదాన్ని పంచేందుకు చిన్న పార్కు కూడా లేని దుస్థితి. ప్రాజెక్టు వద్ద రెండు వైపులా ఉన్న ఖాళీ స్థలాల్లో పార్కుల నిర్మాణాలకు ప్రతిపాదన ఉంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాగానే 1996 నుంచి నేటివరకు పార్కుల నిర్మాణాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించలేదు. 2007లో అప్పటి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం పార్కుల నిర్మాణాలకు అనుమతిస్తూ రూ.11.30కోట్ల నిధులను కేటాయించింది. ఆ పనులు చేపట్టేందుకు టెండర్లు కూడా పిలిచారు. తర్వాత కాంట్రాక్టర్ పనులు చేయకుండా ఆలస్యం చేయడంతో నీటి పారుదల శాఖ అధికారులు పార్కు పనులను ఉద్యానవనశాఖకు అప్పగించారు. ఆ శాఖ అధికారులు ప్రాజెక్టు వైపు చూడలేదు. దీంతో పార్కుల నిర్మాణం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. రెండేళ్ల క్రితం జూరాల జలాశయంలో బోటింగు ఏర్పాటు ప్రతిపాదనలతో పర్యాటక శాఖ అధికారులు ప్రాజెక్టును సందర్శించినప్పటికీ అది అక్కడితోనే ఆగిపోయింది. భవిష్యత్‌లోనైనా జూరాల వద్ద పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆల్మట్టి వద్ద ఆకట్టుకుంటున్న పర్యాటకం


ప్రాజెక్టులో నీటిని నిలుపుకోవడంలో కర్ణాటక ప్రభుత్వం ఎంత ముందస్తుగా వ్యవహరిస్తుందో, అదే తీరులో పర్యాటకంపై కూడా దృష్టి సారించింది. ఆల్మట్టి ప్రాజెక్టు వద్ద పర్యాటకం ఎంతగానో ఆకట్టుకుంటుంది. పార్కులు, ఫౌంటేన్‌లు, ఎటూ చూసిన పచ్చని చెట్లు, ప్రాజెక్టు దిగువకు వెళ్లే వరకు ఆకట్టుకునే విధంగా పార్కులను తీర్చిదిద్దారు. వచ్చే సందర్శకులకు పూర్తిగా అహ్లాదాన్ని పంచడంతో పాటు, ఆదాయాన్ని కూడా సమ కూర్చుకుంటున్నారు. ప్రాజెక్టు పరిసరాలలోనూ పెద్ద ఎత్తున నర్సరీని ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలను సరఫరా చేస్తున్నారు. దిగువన వంతెన నిర్మించడం వల్ల వాహనాల రాకపోకలు కొనసాగుతాయి. ప్రాజెక్టుపైకి ఏ ఒక్క వాహనాన్ని గాని, మనుషలను అనుమతించకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఒక వేళ కర్ణాటకలో ఉన్న ఆల్మట్టి ప్రాజెక్టు చాలా పెద్ద ప్రాజెక్టు అని భావించినా అంత పెద్ద ఎత్తున పర్యాటకం అభివృద్ధి చేయలేక పోయినా కనీసం ఒక్క పార్కు, కనీసం కూర్చునేందుకు కుర్చీలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. భవిష్యత్‌లోనైనా జూరాల ప్రాజెక్టు వద్ద కూడా దిగువ బ్రిడ్జి, పార్కుల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ఆల్మట్టి ప్రాజెక్టు ఆవరణలో ఉన్న మరో పార్కు ముఖద్వారం



ఆల్మట్టి డ్యామ్ దిగువకు వెళ్లే ముఖద్వారం



సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొద్ద దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను 179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.



నర్సింగ్‌పై నజరేదీ?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు
- నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు
- 248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ
- రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..
- విద్యార్థులకు అందని బోధన
- భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు.. | ముందంజలో ఉన్నవి

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు
85,42,213

> రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.



ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం-రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టర్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి

- మంత్రి లక్ష్మారెడ్డి
- జగబోయిన్‌పల్లిలో సబ్‌స్టేషన్ ప్రారంభం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి లక్ష్మారెడ్డి

ఊర్కొండ(జడ్చర్ల): తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని వైద్యారోగ్యశాఖమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన ఉమ్మడి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. జకినాలపల్లిలోమొక్కలునాటారు. రూ3లక్షలతో నిర్మించి తలపెట్టిన పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 300 మందికి మంచి నీటి క్యాన్లు, మొక్కలు పంపిణీ చేశారు. జగబోయిన్‌పల్లి లో రూ. కోటి80లక్షలతో నిర్మించిన సబ్ స్టేషన్‌ను ప్రారంభించారు. స్త్రీనిధి బ్యాంక్ లింకేజీ కింద 15 స్వయం సహాయక సంఘాలకు రూ. 20లక్షల 360వేల చెక్కులను అందించారు.

24గంటల విద్యుత్ ఇస్తాం..

తెలంగాణ ప్రభుత్వం వచ్చే రబీకి వ్యవసాయానికి 24గంటల విద్యుత్ ఇస్తామని, కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాత కోతలు లేని కరెంట్‌ను అందిస్తున్నామని, జగభోయిన్‌పల్లి సబ్ స్టేషన్ ద్వారా నాలుగు గ్రామాలకు జగభోయిన్‌పల్లి, వేముల, రాంరెడ్డిపల్లి, బొమ్మరాశిపల్లి గ్రామాల ప్రజలకు,రైతులకు కరెంట్ కష్టాలు తొలగుతాయని అన్నారు. కల్వకుర్తి, పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు వస్తుందనారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దీప, జెడ్పీటీసీ హైమావతి, వైస్ ఎంపీపీ సుదర్శన్, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ముచ్చర్ల జనార్దన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు గిరినాయక్ పాల్గొన్నారు.

కళాకారులకు చేయూత

జడ్చర్ల: వివిద కళా రంగాలకు సంబందించి ప్రభుత్వం చేయూత నిస్తుందని ఆదేవిదంగా కళాకారుల సంక్షేమానికి కృషి చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సత్యనారాయణ స్వామి ఆలయం ఆవరణలో జడ్చర్ల కళావేదిక ఆద్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి లక్ష్మారెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం కళారంగాలకు మొదటి నుంచీ ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర అనిర్వచనీయమని కొనియాడారు. జానపద, సాంస్కృతిక, చిత్రకళ, తదితర విబిన్న రంగాల కళలకు చిహ్నంగా తెలంగాణాను పేర్కొనవచ్చన్నారు. జడ్చర్లలో అంబేద్కర్ కళాభవన్, బాలభవన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు కళాకారులను మంత్రి లక్ష్మారెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శివకుమార్ తదిరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను బలోపేతం చేద్దాం



జహీర్ అప్సర్‌కు స్వాగతం పలుకుతున్న మెనార్టీ కాంగ్రెస్ నాయకులు

జడ్చర్ల: స్వర్గీయ రాజీవ్‌గాంధీ ఆలోచనలను, ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింతగా బలోపేతం చేయాలని ఆల్‌ఇండియా మైనార్టీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జహీర్ అప్సర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన హైదరాబాద్ వెళ్తూ జడ్చర్లలో కొద్ది సేపు ఆగారు. ఈసందర్భంగా స్థానిక మైనార్టీ సెల్‌కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి చేసిన సేవలను, ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని ఈ సందర్భంగా కోరారు. రాజీవ్ యువత అబివృద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పించారని అన్నారు. గ్రామాలు బలోపేతం అయితేనే దేశ ప్రగతి ముందుకు సాగుతుందని భావించారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను గ్రామీణ స్థాయిలోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని 2019లో అదికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఫక్రుద్దీన్ అహ్మద్, జిల్లా అధ్యక్షుడు ఖుర్షీద్ అహ్మద్, మాజీ జెడ్పీటీసీ రబ్బానీ, నాయకులు మినాజ్, ఖయూమ్, హుమాయిన్, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల నెత్తిన శఠగోపం.!



డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బంది

నారాయణపేట రూరల్: నారాయణపేట మండలం అభంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నెమళ్లపల్లి గుట్టపై వెలిసిన కనకాద్రి స్వామి ఆలయం నూతన పాలకమండలి సభ్యులు, అధికారులు కలిసి భక్తులకు శఠగోపం పెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జాతర నేపథ్యంలో టెండర్లు పిలవకుండానే ఇష్టారీతిన అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తున్నారు. ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చొరవతో ఇక్కడ తొలిసారిగా పాలకమండలి ఇటీవల కొలువుదీరింది.

వసూళ్లకు పాల్పడిన అధికారులు..

వాస్తవానికి దేవాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో ఉత్సవాల సమయంలో తైబజార్, పార్కింగ్, టెంకాయలు, తలనీలలకు సంబందించి టెండర్లు పిలవాలి. ఇక్కడ టెంకాయల వేలం తప్ప మిగితా వేటికి టెండర్లు నిర్వహించలేదు. పాలక మండలి సభ్యులతో కలిసి దేవాదాయశాఖ సిబ్బంది తై బజార్ వసూళ్లకు దిగారు. ఈ ఆలయం పర్యవేక్షిస్తున్న ఇన్స్‌పెక్టర్ కవితతో పాటు వేర్వేరు ఆలయాలకు చెందిన ఈఓ ప్రసాద్, ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వరి హాజరై ఆ శాఖా కార్యాలయంలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ స్థాయి ఉద్యోగి తిరుపతితో నేరుగా స్టాళ్ల దగ్గరుకు పంపించి తైబజార్ వసూలు చేశారు.

అర్చన టికెట్‌పై రూ.250వరకు వసూలు

టెండర్ పిలువక పోయినా అధికారుల పర్యవేక్షణలో పాలకమండలి ప్రత్యేకంగా టికెట్లు ముద్రించి తై బజార్ వసూలు చేయాలి. కాని అలా చేయకుండా ఆలయంలోని రూ.20 విలువ గల అర్చన టికెట్లతో జాతరలో ఏర్పాటు చేసిన సుమారు వంద స్టాళ్ళకు ఇష్టారీతిగా పెన్నుతో డబ్బులు రాసి రూ.250వరకు వసూలు చేశారు. ఇలా కొబ్బరికాయ తదితర వస్తువులపైనా అధికధర వసూలు చేశారు. ఈ విషయమై దేవాదాయశాఖ కమిషనర్ కృష్ణను వివరణకోరగా విచారణ చేస్తామని చెప్పారు. తప్పు ఉంటే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

దుర్మార్గపు పాలనపై పోరాటం

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



సభలో ప్రసంగిస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



ర్యాలీ నిర్వహిస్తున్న టీమాస్ నాయకులు, కార్యకర్తలు

నాగర్‌కర్నూల్ క్రైం: రాష్ట్రంలో దుర్మార్గపు పాలన కొనసాగుతోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేలేదని, సామాజిక తెలంగాణ కోసం టీ మాస్ ఫోరంను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఆదివారం టీమాస్ ఫోరం జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తమ్మినేని మాట్లాడారు. ఎన్నికలకు ముందు సీఎం కేసీఆర్ ఎన్నో వాగ్దానాలు చేసి ఇప్పుడు వాటిని తుంగలో తొక్కేసారన్నారు. ఆర్థిక అసమానతలు తొలగే రాజకీయ పాలన కోసం ముందుకు నడవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో రైతులు, దళితుల భూములను లాక్కుంటున్నారని, ఫలితంగా వారు ఉపాధి కోల్పోయి వీధిన పడినా ఈ ప్రభుత్వానికి సోయి లేదన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరు పేదలకు పది లక్షల డబుల్ బెడ్రూంలు కట్టిస్తామని ఎన్నో వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చాక ప్రజల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తుందోని ధ్వజమెత్తారు. కులాల్లోనే ఏబీసీడీ వర్గీకరణ కాకుండా రాజకీయాల్లో కూడా దాన్ని అమలు చేయాలన్నారు. అగ్ర కులాల పండుగలను ఈ ప్రభుత్వం గౌరవిస్తూ నిమ్నజాతి వర్గాల పండుగను విస్మరిస్తూ భేదాభిప్రాయాలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో అన్యాయం జరిగితే టీ మాస్ ఊరుకోదని, అన్యాయం జరిగిన చోటికి పోలీసులు, కలెక్టర్లు, చివరికి సీఎం వచ్చినా టీ మాస్ చేతులు ముడుచుకుని ఉండదని స్పష్టం చేశారు. అంతకుముందు ప్రజాయుద్ధనౌక గద్దర్ ఆటాపాట, మాటలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, ఆశయ్య, నాగర్‌కర్నూల్ జెడ్పీటీసీ కొండా మణెమ్మ, సీపీఎం నేతలు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, గోపాస్ లక్ష్మణ్, పలు ప్రజా సంఘాలు, కుల సంఘాల నేతలు పాల్గొన్నారు. అంతకుముందు నాగర్‌కర్నూల్ జూనియర్ కళాశాల నుంచి సభాస్థలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

ఐజీ ప్రవీణ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్: జిల్లాలోని పోలీసులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు శాంతిభద్రతల పరిరక్షణలో తోడు ఉండాలని ఐజీ ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఉమ్మడి జిల్లా పర్యటనలో భాగంగా నాగర్‌కర్నూల్ ఎస్పీ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా పోలీసులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే రోజుల్లో పోలీస్ ఉద్యోగులందరికీ ప్రభుత్వం తీపికబురు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న సమస్యలు, ఒత్తిళ్లతో బాధపడుతున్న ఉద్యోగులందరి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఫ్రెండ్లీ పోలీసింగ్, షీ టీమ్స్ తదితర సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు. ఉమ్మడి జిల్లాలో క్రైం రేట్ తక్కువగా ఉండటంతో ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్‌ను ఆయన అభినందించారు. ఆయన వెంట ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు ఉన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

వయోజన విద్య ఉప సంచాలకులు వీరభద్రరావు

మల్దకల్ (గద్వాల): జోగుళాంబ గద్వాల జిల్లాలో వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు సాక్షర భారత్ కోఆర్డినేటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వయోజన విద్య జిల్లా ఉప సంచాలకులు వీరభద్రరావు సూచించారు. ఆదివారం మల్దకల్ మండలంలోని అమరవాయి, గట్టు మండలంలోని పెంచికలపాడు, ఆరగిద్ద, కేటిదొడ్డి, ధరూర్ మండలాల్లోని సాక్షర భారత్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న జోగుళాంబ అక్షరబోధిని పరీక్షలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నిరక్షరాస్యులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం ఆగస్టు, మార్చి నెలల్లో వారికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వారి సామర్థ్యాన్ని పరిశీలించేందుకే ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఏ–గ్రేడ్, బి–గ్రేడ్ వచ్చిన వారు సంపూర్ణ అక్షరాస్యులుగా గుర్తించి, సి–గ్రేడ్ వచ్చిన వారిని ఏ–గ్రేడ్‌కు తెచ్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోఆర్డినేటర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ పిడి న్యూమన్, జనశిక్షణ సంస్థ నిర్వాహకులు సుబ్బారెడ్డి, మండల కోఆర్డినేటర్ దేవరాజు, గ్రామ కోఆర్డినేటర్లు తదితరులు ఉన్నారు.

సామాజిక ఓట్లు బందీ



టీ-మాస్ ఆవిర్భావ సభలో అభివాదం చేస్తున్న గద్దర్, కంచె ఐలయ్య తదితరులు

మహబూబ్‌నగర్ రూరల్: అధికారం కోసం పాలకులు ఆడుతున్న వింత నాటకాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సామాజిక వర్గాల ఓట్లు దొరలు, భూస్వాముల చేతిలో బందీ అయ్యాయని ప్రజా యుద్ధనౌక, టీ- మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యుడు గద్దర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం టీ-మాస్ జిల్లా ఆవిర్భావ జిల్లా సభ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో జరిగింది. అంతకుముందు మున్సిపల్ టౌన్‌హాల్ నుంచి ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభకు ముఖ్యఅతిథులుగా గద్దర్, తమ్మినేని వీరభద్రం, కంచ ఐలయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గద్దర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మభ్యపెట్టడం తప్ప ఆయా సామాజిక వర్గాలకు రాజకీయ పార్టీలు, పాలకులు చేసిందేమి లేదని విమర్శించారు.

ఏ వాగ్దానం అమలు చేశారు?

దళితులకు మూడు ఎకరాల భూమి, ముస్లింలు, గిరిజనులకు 12శాతం రిజర్వేషన్లు, బీసీలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న వాగ్దానాల్లో ఏ ఒక్కటి అమలు పరిచారో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవలం ఓటుబ్యాంకుగానే కొనసాగితే సామాజిక వర్గాల ఉనికికే ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంటుందని విచారం వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న నష్టాలు, కష్టాలను గద్దర్ పాటలతో పాటు నాటక రూపంలో ప్రదర్శించడం ఆకట్టుకుంది. బంగారు తెలంగాణగా మారుస్తారనుకుంటే మొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ భూతల పురాణంతో ప్రజలను తారెత్తిస్తున్నారని ఆరోపించారు. రాబోయే 2019 ఎన్నికల నాటికి టీ-మాస్ ఫోరం ఓ బలమైన రాజకీయ శక్తిగా అవతరిస్తుందని గద్దర్ ధీమా వ్యక్తం చేశారు.

గద్దర్ కొత్త గెటప్

సమాజంలో జరుగుతున్న రుగ్మతలను తొలగించే దిశగా తనవంతు కృషి చేస్తు న్న ప్రజాయుద్ధనౌక, టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు గద్దర్ తన గెటప్ మార్చారు. ఎప్పుడూ చేతిలో కర్ర, భుజాన గొంగళి, కాళ్లకు గజ్జెలు గోసితో దర్శనమిచ్చే ఆయన పూర్తిగా గెటప్ మార్చారు. సామాజికవర్గాలకు న్యాయం జరగడం లేదని, ఆ దిశగా ప్రజల్లో మార్పురావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన నుంచే మార్పు జరగాలని సూచిస్తూ ప్యాంట్, షర్ట్ ధరించి ఇన్‌షర్ట్ వేసుకుని టై కట్టుకున్నట్లు చెప్పారు.

విద్యతోనే అభివృద్ధి సాధ్యం

ప్రొఫెసర్ కంచ ఐలయ్య

విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యత అమాయకత్వం కారణంగా సామాజిక వర్గాల వారు అట్టడుగు స్థాయికి చేరుకుంటున్నారని టీ-మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ కంచ ఐలయ్య అన్నారు. ఫలితంగా భూస్వాముల పెత్తనంలో నలిగిపోతున్నారని, దీన్ని రూపుమాపాలంటే క్షేత్ర స్థాయి నుంచే విద్యా బోధన జరగాలని అన్నారు. టీ-మాస్ ఫోరం రాజకీయ శక్తిగా ఎదిగి అధికారంలోకి వస్తే మొదటి ప్రాధాన్యత తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కేరళ తరహా ఇంగ్లీష్ మీడియం విద్యా బోధన జరిగేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పాలమూరు జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక కరువు కారణంగా వేలాది మంది వలసలు వెళ్తున్నారని, పాలకులు వీరి గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లే ప్రయత్నం చేస్తున్న కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అందుకోసం అన్ని సామాజిక వర్గాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ సభలో తెలంగాణ మేధావుల ఫోరం జిల్లా చైర్మల్ జలజం సత్యనారాయణ, టీ-మాస్ ఫోరం స్టీరింగ్ కమిటీ సభ్యుడు జాన్ వెస్లీ, ఐక్యవేదిక నాయకులు రాయికంటి రాందాస్, వినోద్‌కుమార్, పరమేశ్వర్, హాజమ్మ, మంత్రి నర్సింహయ్య, వెంకట్‌నర్సయ్యయాదవ్, కంచిమి లక్ష్మణ్, పొన్నకల్ కృష్ణయ్య, ఖమర్ అలీ, గాలి యాదయ్య, టి.సాగర్, ఎం.కుర్మయ్య, ఎన్.కుర్మయ్య, చంద్రకాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలి


మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం సంతకం చేస్తున్న ఎమ్మెల్యే డీకే.అరుణ

గద్వాల అర్బన్: మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎమ్మెల్యే డీకే.అరుణ డిమాండ్ చేశారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఎమ్మెల్యే డీకే.అరుణ డిమాండ్ చేశారు. మహిళా కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం మహిళలచే సంతకాల సేకరణ ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షులు బండల పద్మావతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేపట్టిన సంతకాల సేకరణకు ఎమ్మెల్యే డీకే.అరుణ పాల్గొని సంతకం చేశారు. ఈ సదర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మహిళలపై చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. మహిళలను గౌరవించడంలో కేటీఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితమయ్యిందని ధ్వజమెత్తారు. క్యాబినెట్‌లో మహిళలకు స్థానం కల్పించడకపోవడం దుర్మార్గమన్నారు. మహిళా సాధికారత సాధించడంలో ఎన్‌డీఏ , టీఆర్ఎస్ ప్రభుత్వాలు విఫలమయ్యారని విమర్శించారు. కాంగ్రెస్‌తోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్‌లో మహిళలంతా ఏకమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మంజుశ్రీ, జయలక్ష్మి, నేతలు సత్యవాణి, బుజ్జి, అనిత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మత్స్యకారుల అభ్యున్నతికి కృషి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట: మత్స్యకారుల అభివృద్ధికి టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండాలంలోని వివిధ పార్టీలకు చెందిన మత్సకారులు సుమారు 200 మంది ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు సీయం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని చెప్పారు. మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న చేపపిల్లలను వినియోగించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకురావాలన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, మదనాపురం మార్కెట్ చైర్మన్ రాజేశ్వరమ్మ, టీఆర్ఎస్ నాయకులు చెన్నకేశవరెడ్డి, కొండారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లతీఫ్, జగన్మోహన్‌రెడ్డి, గాడీల ప్రశాంత్, బాలనారాయణ, అమ్మపల్లి బాలకృష్ణ, కటికే శ్రీను, మిషేక్, భీంరెడ్డి, సంజీవులు, బాబురెడ్డి, మత్సకారులు పాల్గొన్నారు.

పార్లమెంట్‌లోచట్టంతోనే సీపీఎస్‌కు పరిష్కారం

ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): సీపీఎస్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కావాలంటే పార్లమెంట్‌లో చట్టం కావాలని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ కాంట్రాబ్యూటరీ పెన్షన్ (సీపీఎస్) స్కీం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అర్అండ్‌బీ అతిథి గృహంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని చెప్పారు. సీపీఎస్ ఉద్యోగుల డిమాండ్ల న్యాబద్ధమైనవేనని చెప్పారు. పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు అని అన్నారు. సీపీఎస్ ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి తన మద్దతు ఉంటుందని చెప్పారు. అనంతరం సెప్టెంబర్ 1వ తేదిన నిర్వహించనున్న సాముహిక సెలవు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణరావు, టీజీఓ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణగౌడ్, బక్కశ్రీనివాస్, సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సనాతనబాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జ్ఞానేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

'కాంగ్రెస్ అధికారానికి వనపర్తి నాంది కావాలి'

వనపర్తి ఎమ్మెల్యే చిన్నారెడ్డి


పార్టీలోకి యువకులను ఆహ్వానిస్తున్న చిన్నారెడ్డి

వనపర్తిటౌన్: తెలంగాణ మలిదశ ఉద్యమానికి నాంది పలికిన వనపర్తి అదే స్ఫూర్తితో 2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడానికి నాంది కావాలని వనపర్తి ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి చిన్నారెడ్డి .పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ రోజురోజుకు బలోపేతమవుతుండడంతో అధికారపక్షం ఓర్వలేకపోతుందని నిప్పులు చెరిగారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలకృష్ణయ్య క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన సద్భావన సదస్సు సందర్భంగా టీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల్లో పనిచేస్తున్న 300 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019లో కేసీఆర్ గెలవడం కష్టమని జోష్యం చెప్పారు. టీఆర్ఎస్ క్యాంపు కార్యాలయం ఏడాదిలో ఖాళీ కావడం ఖాయమన్నారు. వనపర్తిలో మళ్లీ కాంగ్రెస్ జెండా ఎగురడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం..

నిరుద్యోగులతో కేసీఆర్ ప్రభుత్వం చలగాటమాడుతుందని అధికారం అడ్డుపెట్టుకొని పబ్బం గడుపుతుందోని మండిపడ్డారు. రావుల చంద్రశేఖర్‌రెడ్డి హయాంలోనూ, తన హయాంలోనూ ఎన్నడూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించలేదని, ఇప్పుడు పార్టీ ఫిరాయింపు సంస్కృతికి టీఆర్ఎస్ తెరలేపిందని విమర్శించారు. నాగర్‌కర్నూల్ యూత్ కాంగ్రెస్ పార్లమెంటు అధ్యక్షుడు శివసేనారెడ్డి మాట్లాడుతూ యువకులంతా కలిసికట్టుగా కాంగ్రెస్ వెంట నడిచి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని వివరించారు. ఈ సందర్భంగా జరిగిన బైక్ ర్యాలీలో చిన్నారెడ్డి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు తైలం శంకర్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కిరణ్‌కుమార్, రాగివేణు, నారమ్మ, దేవేందర్, బ్రహ్మం, బాబా, భువనేశ్వరి, నందిమళ్ల శ్యాం, విజయలక్ష్మి, ఖమర్‌మియా, సయ్యద్‌అక్తర్, అనీస్ తదితరులు పాల్గొన్నారు.

ఊరికొక ఉద్యోగం ఏమైంది.!

వనపర్తిరూరల్: 'ఇంటికో ఉద్యోగం, లక్ష ఉద్యోగాలు అన్నారు..కానీ ఊరికొక ఉద్యోగమైనా ఇచ్చారా.? అని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గుండెమోని భరత్‌గౌడ్ సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించారు. ఆదివారం మండల పరిధిలోని నాగవరం శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన వనపర్తి జిల్లా బీజేవైఎం జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ వస్తే భూతల స్వర్గం సృష్టిస్తామనేటట్లు ప్రగల్భాలు పలికారని విమర్శించారు. దళిత సీఎం, దళితులకు మూడేకరాల భూమి, బంగారు తెలంగాణ తదితర ఎన్నో మాయమాటలు చెప్పారని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావులకు మాత్రమే బంగారు తెలంగాణ వచ్చిందని, మిగిలిన నాలుగున్నర కోట్ల మంది కష్టాలను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయం అంటే ఎన్నికలని, రాబోయే ఎన్నికలకు ప్రతి బీజేవైఎం కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల రవింధ్రనాథ్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు మోహన్‌కుమార్ యాదవ్ తదితరులున్నారు.

క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న అంతయ్య

జడ్చర్ల టౌన్: రాష్ట్రం లోని అన్ని క్వారీలపై వడ్డెలరకు పూర్తి హక్కులు కల్పించా లని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎత్తరి అంతయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఆది వారం బాదేపల్లి పట్టణం టీఎన్‌జీఓ భవనంలో నిర్వహించిన వడ్డెరసంఘం జడ్చర్ల అసెంబ్లీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాళ్లను నమ్ముకుని బతుకు సాగిస్తున్న తమకు జీవనాధారం చూపాలన్నారు. వడ్డెర సంఘానికి 1952లో సీటీ యాక్టు నుంచి విముక్తి లభించిందని, అప్పటినుంచే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. వడ్డెరలు అన్ని రంగాల్లోనూ వెనకబడి ఉన్నారని, విద్య ద్వారానే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి దిశగా పయనించ వచ్చన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో వడ్డెర ఆత్మగౌరవ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం ముఖ్య సలహాదారు డా.ఓ.కృష్ణయ్య, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి దాసర్ల భూమయ్య, జడ్చర్ల అధ్యక్షుడు వెంకటయ్య, మహబూబ్‌నగర్ అధ్యక్షుడు చంద్రయ్య, వల్లెపు శంకర్‌లు పాల్గొన్నారు.

సాక్షి
వనపర్తి
సోమవారం । ఆగస్టు । 21 । 2017
మన వనపర్తి



వెండితెర



వనపర్తిలో

శ్రీరామా: జయ జానకి నాయక
శ్రీనివాస: ఫిదా
శ్రీరంగ : లై
శ్రీవెంకటేశ్వర: నేనే రాజు నేనే మంత్రి
బృందావన్ :బీజే

గురుకులాలకు భవనాలు నిర్మించాలి

వీపనగండ్ల: గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఆది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలల అధ్యాయన యాత్రలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని ఎస్సీ గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీపనగండ్ల ఎస్సీ గురుకుల పాఠశాల భవనానికి ఐదేళ్లల్లో రూ.20 కోట్లతో భవనం నిర్మిస్తామని చెప్పిన అధికారులు నేటికీ పనులు ప్రారంభించలేదన్నారు. నాయకులు దేవేందర్, నరేష్, మహేష్, నవీన్ ఉన్నారు.



పాఠశాలలో చెత్తను చూయిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

Zone Guide

22న మండలస్థాయి పోటీలకు ఎంపిక

వనపర్తి విద్యావిభాగం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానం లో ఈ నెల 22న మండల స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పోటీల జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు ఫిజికల్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 22న అండర్–17, 24న అండర్–14 బాలబాలికలకు వివిధ క్రీడల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆసక్తి గల విద్యార్థులు ఆయా తేదీల్లో ఎంపిక పోటీలకు హాజరు కావాలని కోరారు. సెల్ నం.94409 80282,90002 69629ను సంప్రదించాలని ఆయన కోరారు.

ప్రతిఒక్కరూ చదువుకోవాలి

వృద్ధులకు సూచించిన ఎంపీడీఓ రెడ్డయ్య

ఖిల్లాఘనపురం: చదువుకు వయసుతో సంబంధం లేదని, ప్రతిఒక్కరూ చదువుకోవచ్చని ఎంపీడీఓ రెడ్డయ్య అన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఆదివారం వయోజనులకు ఎన్ఐఓఎస్ పరీక్ష నిర్వహించారు. సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ నెహ్రూనాయక్ తో కలిసి ఆయన పలుగ్రామాల్లో పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ సాక్షరభారత్ కేంద్రాల్లో విద్యనేర్చుకున్న వయోజనులు, మధ్యలో బడిమానిన వయోజనులు పరీక్షలు రాశారన్నారు. మండలంలో 935 మందికిగాను 708 మంది వయోజనులు పరీక్షలు రాశారని ఆయన వెల్లడించారు.



గోపాల్‌పేట: పరీక్షను పర్యవేక్షిస్తున్న జిల్లా పర్యవేక్షణాధికారి శ్రీనివాస్‌రెడ్డి



ఖిల్లాఘనపురం: కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ రెడ్డయ్య

పర్యవేక్షించిన జిల్లా అధికారి

గోపాల్‌పేట: గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో ఆదివారం వయోజనులకు సాక్షర భారత్ మిషన్‌కు సంబంధించి ఎన్ఐఓఎస్ సార్వత్రిక పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను జిల్లా పర్యవేక్షణాధికారి శ్రీనివాస్‌రెడ్డి, మండల కోర్డినేటర్ జి. సత్యం పర్యవేక్షించారు. గోపాల్‌పేట మండలంలో 477 మంది, రేవల్లిలో 424 మంది పరీక్షలు రాసినట్లు మండల కోఆర్డినేటర్ తెలిపారు. గ్రామ కోఆర్డినేటర్లు ఉన్నారు.

ఇంటర్వ్యూ

'ఆరుతడి'తో అధిక లాభాలు

– డాకేశ్వర్‌గౌడ్, ఏఓ

అంశం: పంటలసాగు



వీపనగండ్ల: వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులు ఆరుతడి పంటల నుసాగు చేసుకోవడం వల్ల అధిక లాభం పొందవచ్చని వ్యవసాయాధికారి డాకేశ్వర్‌గౌడ్ సూచించారు. ఆదివారం ఆయన 'సాక్షి' ఇంటర్వ్యూలో మాట్లాడారు.

ప్ర. వర్షాధారంపై సాగు చేస్తున్న పంటలెన్ని ?

జ. వివిధ గ్రామాల్లో వర్షాధారంపై దాదాపు 10,500 ఎకరాల్లో రైతులు పంటలను సాగు చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఆలస్యంగా పంటలు సాగు చేయడంతో దిగుబడులు తగ్గుతాయి.

ప్ర. వివిధ కాల్వల కింద ఎన్ని ఎకరాల్లో పంటలు సాగవుతాయి ?

జ. మండలంలో జూరాల, భీమాకాలువల కింద రైతులు దాదాపు 8 వేల ఎకరాల్లో వరి పంటతో పాటు వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు.

ప్ర. తెగుళ్ల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు.?

జ. రైతులు కోరితే నేరుగా పంట పొలానికి వెళ్లి పంటలను ఆశించిన తెగుళ్లపై పరిశీలన జరుపుతాం. వాటి నివారణ కోసం తగు సూచనలు, సలహాలు ఇస్తున్నాం.

ప్ర. అధిక యూరియా వాడటం వల్ల ఎలాంటి నష్టం వాటిల్లుతుంది ?

జ. గతంలో రైతులను భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించాం. అధిక యూరియాను వాడటం వల్ల తెగుళ్లతో పాటు చీడపీడల బెడద కూడ అధికంగా ఉంటుంది. ఈ విషయమై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని కూడ నిర్వహించాం.

ప్ర. సమగ్ర సర్వే మాటేమిటీ?

జ. మండలంలో80శాతం సమగ్ర సర్వే పూర్తి చేశాం. మిగిలిన వారు వలస వెళ్లడంతో వారి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు.

సారా మానేసిన వారికి 'ఉపాధి'



మాట్లాడుతున్న టీఆర్ఎస్ నాయకులు

పాన్‌గల్: సారా విక్రయాలు మానివేసిన వారికి ప్రభుత్వం అందిస్తున్న సాయాన్ని వినియోగించుకోవాలని టీఆర్ఎస్ నాయకులు పుల్లారావు, అడివన్న అన్నారు. గ్రామానికి చెందిన కిష్టన్న సారా విక్రయాలు మానివేసినందుకు ప్రభుత్వం ఉపాధికి అందించిన రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన కిరాణ షాపును ఆదివారం వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సారా తయారీ, అమ్మకాలు మానేసిన వారిని ప్రభుత్వం ఆదుకుంటుదన్నారు.

ప్రెస్‌క్లబ్ మండల కమిటీ ఎన్నిక





అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆంజనేయులు, శశిధర్

వీపనగండ్ల: మండల కేంద్రంలో ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా రాములు, ప్రధాన కార్యదర్శిగా శశిధర్ , సహాయ కార్యదర్శిగా నర్సింహ, కోశాధికారిగా శివశంకర్, గౌరవ అధ్యక్షుడిగా కృష్ణయ్య, గౌరవ సలహాదారుగా శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులుగా కృష్ణయ్య, బత్తుల రాము, రవీందర్, శేఖర్‌ను ఎన్నుకున్నారు.

భక్తిశ్రద్ధలతో బీరప్ప బోనాలు

వనపర్తిరూరల్: మండలంలోని చందాపూర్‌లో ఆదివారం బీరప్ప బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిరుమయ్యగుట్టలో చివరి శ్రావణ శనివారం దాసంగం నిర్వహించిన మాదాని కురువలు మరుసటి రోజు గ్రామంలో పెద్దఎత్తున బీరప్ప బోనాలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా బోనాలతో గ్రామ శివారులోని బీరప్ప ఆలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు మల్లయ్య, సుధాకర్, బాలయ్య, చంద్రయ్య, అశోక్ ఉన్నారు.

'ప్రజావాణి'ని సద్వినియోగం చేసుకోండి

పాన్‌గల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ తహసీల్దార్ చక్రపాణి తెలిపారు. కార్యక్రమానికి మండల స్థాయి అన్ని శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

మందకృష్ణ పర్యటనను విజయవంతం చేయండి

వనపర్తి విద్యావిభాగం: నాగర్‌కర్నూల్ జిల్లాలో ఈ నెల 23న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నిర్వహించే పర్యటనను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ కార్తిక్ మాదిగ ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. ఎస్సీ వర్గీకరణలో జాప్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు చేయాలన్న అంశంపై ఆయన చర్చించనున్నారని చెప్పారు.

రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు కృషి

పాన్‌గల్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రేమద్దులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకు యూత్ కాంగ్రెస్ పనిచేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పరమేశ్వర్‌రెడ్డి, శివారెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

గోపాల్‌పేట: మండల కేంద్రంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని కాంగ్రెస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సమీపంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జగన్, పుల్లయ్య, పిట్టల అబ్దుల్లా, మేస్త్రీ బాలయ్య, నాగశేషి, శివన్న, గోపాల్, శ్రీశైలం, బక్కన్న, కురుమూర్తి, శ్రీనువాసులు, తిరుపతి, మహేష్, వెంకటయ్య, యాదగిరి, లక్ష్మయ్య ఉన్నారు.



పాన్‌గల్: బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న యూత్ నాయకులు

సాక్షి
సోమవారం | ఆగస్టు | 21 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
→ Admissions: TS ICET - 2017 Spot Admissions from 22nd August
→ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భవానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10^{th} element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2)** 2 **3)** 4 **4)** 1
5) 4 **6)** 1

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75
and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):


Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet


13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3^{rd} from left) 1 © 5 :
+2 +3
(3^{rd} from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6^{th} from left) G 9 A :
–2 –3
(6^{th} from right) £ L ?
+2 +3

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.






పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సమూహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



చదువుతోనే సమాజ ప్రగతి

గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్


పర్వతారోహణ చేసిన విద్యార్థినులను సన్మానిస్తున్న ప్రవీణ్‌కుమార్

వనపర్తిరూరల్: జ్ఞాన సమాజాభివృద్ధికి స్వేరోస్ కృషిచేయాలని గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆకాంక్షించారు. ఆదివారం మండలంలోని నాగవరం ఇందుగార్డెన్స్‌లో 'జ్ఞానసమాజం.. స్వేరోస్ బాధ్యత' అనే అంశంపై నిర్వహించిన జిల్లా సెమినార్‌కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తరగతి గదుల్లో నేర్చుకున్న చదువును సమాజాభివృద్ధికి ఉపయోగించాలని, కేవలం పుస్తకాల్లో చదివిన చదువుతో పాటు సమాజాన్ని ఆకలింపు చేసుకోవాలని కోరారు. విద్యార్థి దశలో ఉన్నతులుగా ఎదిగేందుకు స్వేరోస్ టెన్ కమాండ్స్ ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, వాటిని పాటించాలని సూచించారు. ఎమ్మెల్యే జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ నిర్జీవంగా ఉన్న గురుకులాలను ప్రవీణ్‌కుమార్ సారథ్యంలోనే ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలో నాణ్యమైన విద్యకు గురుకులాలను చిరునామాగా నిలిపారని అన్నారు. అనంతరం కిలిమంజారో పర్వతారోహణ చేసిన సునిత, గతేడాది రెనాక్ పర్వతారోహణ చేపట్టిన కవితను ప్రవీణ్‌కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా కమిటీ, పట్టణ కమిటీ సభ్యులు కిరణ్, సాయిబాబా, చిరంజీవి, మంద రాము, మల్లిఖార్జున్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల స్కామ్‌పై విచారణ చేపట్టాలి

సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ


మాట్లాడుతున్న సీపీఐ జిల్లా నాయకురాలు

పాన్‌గల్: పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో పంపులు, మోటర్ల కొనుగోలులో జరిగిన స్కామ్ ఆరోపణలపై ప్రభుత్వం విచారణకు అదేశించాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ నాయకులు నాగం జనార్దన్‌రెడ్డి ఆరోపించినట్లు పంపులు, మోటర్ల కొనుగోలు విషయంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగినట్లు రుజువులు చూపుతున్నారన్నారని, ఆరోపణలపై విచారణకు అదేశించి నిజాలు బయటపెట్టాలన్నారు. ప్రాజెక్టులను అంచనాలు లేకుండా, డీపీఆర్ అనుమతి లేకుండా ఎలా నిర్మిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి నాగం ఆరోపణలపై విచారణకు అదేశిస్తే నిజాలు బయటపడుతాయన్నారు. ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో ప్రజల సొమ్మును దోచుకోవడం సరికాదన్నారు. ఈ విషయంపై పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడ్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీరామ్, చిన్ననారాయణ, అంజి, శివ పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, నాయకులు

వనపర్తిటౌన్: రాజీవ్ గాంధీ అకాల మరణంతో తన వ్యక్తిగత రాజకీయ జీవితానికి తీవ్ర నష్టం జరిగిందని ఎమ్మెల్యే చిన్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అతి చిన్నవయస్సులోనే దేశ ప్రధాని బాధ్యతలను చేపట్టి సంక్షేమ రంగానికి పెద్దపీట వేసి సాంకేతిక విప్లవానికి రాజీవ్‌గాంధీ నాంది పలికారని చెప్పారు. దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు ప్రజలు ఎన్నటికి మరిచిపోలేరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌ప్రసాద్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సయ్యద్ అక్తర్, అనీస్, కమ్మర్‌మియా, కోట్ల రవి, కిరణ్‌కుమార్, ధనలక్ష్మి, జయమ్మ, చిట్టెమ్మ, వాల్యానాయక్, రాధాకృష్ణ, అబ్దుల్లా, చంద్రమౌలి, వెంకటేష్, నాగన్నయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' జేఏసీ జిల్లా కమిటీ ఎన్నిక

వనపర్తిరూరల్: ఉపాధి హామీ పథకంలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీర్ కన్సల్టెంట్ల, ఏపీఓ, సీఓతో జాయింట్ యాక్షన్ కమిటీని ఏకగ్రీవంగా ఆదివారం ఎన్నుకున్నారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జేఏసీ జిల్లా చైర్మన్‌గా బాలయ(పెబ్బేరు ఏపీఓ), కో చైర్మన్‌గా ధనుంజయరాజ్(టీఏ), నరేందర్(టీఏ), అరుణ (టీఏ), బాలస్వామి (ఏపీఓ), సుస్మిత (ఏపీఓ), రషీద్ (టీఓ), గంధం లక్ష్మయ్య(ఎఫ్ఏ), లలిత(ఎఫ్ఏ), నిరంజన్‌గౌడ్(ఎఫ్ఏ), రమేష్(ఎఫ్ఏ), వెంకటరాములు(టీఆర్‌డీఏ), రమేష్(ఈసీ)లను ఎన్నుకున్నారు. జిల్లాలోని అన్ని మండలాల ఉపాధి సిబ్బంది, నయీపాష, రామకృష్ణ, భాస్కర్‌రెడ్డి, కవిత, రాధిక, సౌమ్యశ్రీ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఉపాధి ఉద్యోగులు

కార్మికుల పొట్టకొట్టొద్దు

ఆర్టీసీ కార్మికుల తొలగింపుపై శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం


కాంట్రాక్టర్ అన్నతో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

వనపర్తిటౌన్: ఆర్టీసీ కార్మికులను అకారణంగా తొలగించి వారి పొట్టకొట్టడం తగదని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, వనపర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులు లక్ష్మమ్మ, పద్మ, ఎల్లమ్మ, కృష్ణవేణిలను కాంట్రాక్టర్ విధుల్లో నుంచి తొలగించిన విషయం తెలుసుకున్న ఆయన ఆదివారం ఆర్టీసీ కార్మికుల తరుపున కాంట్రాక్టర్ నర్సింహులుతో మాట్లాడారు. ఏళ్ల తరబడి ఆర్టీసీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను తొలగించడం ఏంటని ఆయన నిలదీశారు. కార్మికులను ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. స్పందించిన కాంట్రాక్టర్ డీఎం రామయ్య వద్దన్నందుకే, అపరిశుభ్రమైన పనులు చేయలేమని కార్మికులు చెప్పడంతో తొలగించామని చెప్పారు. దీంతో అక్కడి నుంచి శ్రీనివాస్‌గౌడ్ డీఎం రామయ్యతో ఫోన్‌లో మాట్లాడగా తనకు సంబంధం లేదని చెప్పారు. అంతకుముందు కార్మికులు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ నందిమళ్ల భువనేశ్వరి, మాజీ కౌన్సిలర్ శ్యాం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట్ల రవిల ఎదుట కాంట్రాక్టర్, కాంట్రాక్టర్ అన్న ఇద్దరు కలిసి బూతులు తిట్టి బస్టాండ్‌లో నుంచి మెడబట్టి తోశారని మహిళలమని చూడకుండా తిడుతున్నారని వారి ఎదుట వాపోయారు.

సాక్షర భారత్‌ను పకడ్బందీగా నిర్వహించాలి


పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీడీ వీరభద్ర రావు

అమరచింత: సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణను పకడ్బందీగా నిర్వహించి అక్షరాస్యత శాతాన్ని పెంచడానికి నిరంతరం చర్యలు తీసుకుంటున్నామని వయోజన విద్యా సంచాలకులు వీరభద్రరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సాక్షరభారత్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న ప్రాథమిక అక్షరాస్యత పరీక్షా కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలను ప్రభుత్వం ఆదేశానుసారం నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో అక్షరజ్ఞానానికి నోచుకోని వారిని చేరదీసి అక్షరాలను నేర్పి వారిలో చైతన్యం తీసుకువచ్చి ప్రాథమిక అక్షరజ్ఞానాన్ని అందిస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలలో 1లక్ష10 వేల మంది నిరక్షరాస్యులు ప్రాథమిక అక్షరాస్యత పరీక్షలకు హాజరయ్యారన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1149 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఈ పరీక్షల్లో పాల్గొన్నవారికి సర్టిఫికెట్లు అందిస్తున్నామని వీటిద్వారా నేరుగా అభ్యర్థులు ఓపెన్ ఎస్సెస్సీ, ఓపెన్ ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే వీలుందన్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే పరీక్షలకు అభ్యర్థులు తమ వీలును బట్టి పరీక్ష కేంద్రానికి హాజరవ్వొచ్చని వెల్లడించారు. పరీక్ష వేళలో మినహాయింపు అవకాశాలను ఇస్తు పరీక్షలను రాయించాలని కోఆర్డినేటర్లకు సూచించారు. వయోజన విద్యా రాష్ట్ర పరిశీలకులు సుబ్బారెడ్డి, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ రవితో పాటు గ్రామ కోఆర్డినేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధిద్దాం

సాక్షరభారత్ వయోజన విద్య జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి


వీపనగండ్ల: ప్రశ్నా పత్రాలను విడుదల చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

వీపనగండ్ల: గ్రామాల్లోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సాక్షరభారత్ వయోజన విద్య జిల్లా ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సార్వత్రిక పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో నిరక్షరాస్యుల లీస్టును తయారు చేసుకోవడం వారిని వయోజన విద్యాకేంద్రానికి రప్పించడం లాంటి అంశాలపై గ్రామ కో ఆర్డినేటర్లు దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన పుల్గరచర్ల, కల్వరాల, వీపనగండ్ల గ్రామాల్లో వయోజన విద్యా పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. సాక్షరభారత్ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుం టామన్నారు. మండలంలో 121 మంది స్త్రీలు, 204 మంది పురుషులు ఈ సార్వత్రిక పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు చందన్‌గౌడ్, నిరంజన్, సర్పంచ్‌లు వీరయ్య, తిరుపతయ్య, కోఆర్డినేటర్లు మౌలాలి, లక్ష్మి, కవిత, వెంకటేశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాలను పరిశీలించిన డీఎల్ఓ

పాన్‌గల్: మండల కేంద్రంతో పాటు మాందాపూర్, రాయినిపల్లి, బుసిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం నిర్వహించిన సాక్షరభారత్ సార్వత్రిక పరీక్ష కేంద్రాలను సాక్షరభారత్ జిల్లా అధికారి(డీఎల్ఓ) శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 గ్రామ పంచాయతీ పరిధిలో 709 మంది వయోజనులు సార్వత్రిక అర్హత పరీక్షకు హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దే కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని ఆయన కోఆర్డినేటర్లకు సూచించారు. కార్యక్రమంలో ఎంసీఓ నిరంజన్‌యాదవ్, ఆయా గ్రామాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



వినియోగంలోకి తీసుకురండి

శ్రీరంగాపూర్: మండలకేంద్రంలోని గుంపనపల్లికి వెళ్లే రహదారి పక్కనే చేతిపంపు బోరు నిరుపయోగంగా ఉంది. చిన్నపాటి మరమ్మతు చేస్తే వినియోగంలోకి వస్తుందని ప్రజలు చెబుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99485 24123

రోడ్డుపైనే నిరీక్షణ!

- బస్‌షెల్టర్ లేక ప్రయాణికుల అవస్థలు
- వేళకు రాని బస్సులతో విద్యార్థుల ఇక్కట్లు

శ్రీరంగాపూర్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు రవాణా సౌకర్యం కల్పించింది. కానీ అధికారుల ప్రణాళికలోపమో.. ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడమో తెలియదు కానీ బస్ షెల్టర్ ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

ఇదీ పరిస్థితి

మండలంలోని శ్రీరంగాపూర్, శేరుపల్లి, నాగసానిపల్లి, కంచిరావుపల్లిలో బస్‌షెల్టర్ లేక విద్యార్థులు, ప్రజలు, రైతులు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీరంగాపూర్‌లోని రంగనాథస్వామి దేవాలయానికి వెళ్లే ప్రయాణికులు కూడా బస్ షెల్టర్ లేక ఇక్కట్లపాలవుతున్నారు. పెబ్బేరు– కొల్లాపూర్ వెళ్లే మార్గంలో అంబేడ్కర్, గాంధీ సర్కిల్‌లో భక్తులు దిగి అక్కడి నుంచి స్వామి దర్శనానికి వెళ్తుంటారు.



శ్రీరంగాపూర్‌లో బస్సుకోసం రోడ్డుపైన నిలిచిన ప్రయాణికులు

దుకాణాల వద్ద..

ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు బస్సుల కోసం రోడ్డుపైనే నిరీక్షిస్తున్నారు. మరికొందరు తప్పనిసరి పరిస్థితుల్లో దుకాణాల వద్ద వేచి ఉంటున్నారు.

వేళకు రాని బస్సులు

ఆయా గ్రామాల్లో బస్సులు వేళకు రాకపోవడంతో విద్యార్థులు సమయానికి పాఠశాలలకు ,కళాశాలలకు వెళ్లలేకపోతున్నారు. ఆర్టీసీ డిపో అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యల దృష్ట్యా సమయానికి బస్సులు నడపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఇబ్బందులెన్నో..

మండలకేంద్రంలో ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నాను. బస్సుషెల్టర్ లేకపోవడంతో రోడ్డుపైనే నిరీక్షిస్తున్నాం. వేసవి, వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నాం. బస్సులు కూడా వేళకు రావడంలేదు.

– నిఖిత, ఇంటర్మీడియేట్ సెకండియర్, కంభాళాపూర్

అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

శ్రీరంగాపూర్– కంచిరావుపల్లి దగ్గర ప్రయాణికులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులకు భద్రత కరువైంది. ప్రభుత్వం స్పందించి షెల్టర్ ఏర్పాటు చేయడంతోపాటు బస్సు సర్వీసులను వేళకు నడపాలి.

– ఆర్. వెంకటస్వామి, సర్పంచ్, శ్రీరంగాపూర్



న్యూస్ బాక్స్

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

కొత్తకోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ప్రొఫెసర్ జయశంకర్ సమావేశ మందిరంలో ఆదివారం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి చెక్కులను అందజేశారు. ఒక్కొక్కరికి రూ. 51 వేల చొప్పున అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీ.జే.బాబు, ఎంపీపీ గుంతమౌనిక, కొత్తకోట సర్పంచ్ చెన్నకేశవరెడ్డి, తహసీల్దార్ మల్లికార్జున్‌రావు, సీడీసీ చైర్మన్ కొట్ల జగన్మోహన్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యులు ఎస్.కే. గనీ, టీఆర్ఎస్ నాయకులు అమ్మపల్లి బాలకృష్ణ, నాగేష్, సంజీవులు, గాడీల ప్రశాంత్, కటికే శ్రీను, మిషేక్, కొండారెడ్డి, శాంతిరాజ్ ఉన్నారు.

టీఎన్‌టీయూసీ హమాలీ కార్యవర్గం ఎన్నిక

అమరచింత: మండల కేంద్రంలో ఆదివారం టీఎన్‌టీయూసీ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు మోది మనోహర్ రాజు తెలిపారు. అధ్యక్షుడిగా లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా రాములు, కార్యదర్శిగా శేఖర్, సహాయ కార్యదర్శిగా రాములు, కోశాధికారిగా చిన్నరఘు, కార్యవర్గ సభ్యునిగా అల్లీపాష, వేనుముల అంజిని ఎన్నుకున్నామన్నారు.

కూలీలు వేతనాలు చెల్లించాలి

పెబ్బేరు: వేసవిలో జిల్లాలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన వేతనాలు కూలీలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ఆదివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమైనా కూలీలకు వేతనాలు ఇవ్వకపోవడమేమిటని ఆయన అధికారులను ప్రశ్నించారు. దాదాపు 3240 మంది కూలీలకు రూ.81 లక్షల కూలి రావాల్సి ఉందని, కలెక్టర్ స్పందించి పెండింగ్ వేతనాలు వచ్చేలా చూడాలని ఆయన కోరారు.

ఆలయాల్లో శ్రావణమాస పూజలు

ఆత్మకూర్: పవిత్ర శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఆలయాల్లో శ్రావణశోభ సంతరించుకుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణంలోని కోట్ల ఆంజనేయస్వామి ఆలయంలో, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయం, సాయిబాబా మందిరం, శ్రీ అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

కొత్తకోట: ఇటీవల జడ్చర్ల పట్టణంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌పూ పోటీల్లో కొత్తకోటకు చెందిన ఢిల్లీ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. అండర్–8 విభాగంలో పల్లవి, మహేష్, అభినయ్ వెండిపథకాలు సాధించారు. అలాగే అండర్–12 విభాగంలో రవితేజ, విష్ణువర్ధన్ జాతీయ స్థాయిలో వెండి పథకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తమ పాఠశాల విద్యార్థులు కరాటేలో జాతీయ స్థాయి పతకాలు సాధించడం పట్ల పాఠశాల చైర్మన్ రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, డైరెక్టర్ విజయన్, కరాటే మాస్టర్ నబీ, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



కరాటేలో ప్రతిభ చాటిన విద్యార్థులతో పాఠశాల చైర్మన్ రావుల రవింద్రనాథ్‌రెడ్డి

హైకోర్టు అడ్వకేట్ జనరల్‌ను కలిసిన న్యాయవాది

అమరచింత: తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ జనరల్ దేశాయిప్రకాష్ రెడ్డిని అమరచింతకు చెందిన న్యాయవాది ఎస్.రఘు జాతీయ అత్యంత వెనుకబడిన కులాల సంక్షేమ సంఘం చైర్మన్ కేసీ కాలప్ప కలిసి పుష్పగుచ్చాలతో అభినందించారు. న్యాయవాది ఎస్.రఘు మాట్లాడుతూ అమరచింతకు చెందిన దేశాయి ప్రకాష్ రెడ్డి అత్యంత ఉన్నత పదవిని పొందడం సంతోషకరమన్నారు.

ప్రకాష్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న అమరచింత న్యాయవాది రఘు



లోకల్ వాయిస్

పనులు వేగవంతం చేయాలి

శ్రీరంగాపూర్: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల్లో జరుగుతున్న మిషన్ భగీరథ పనులను వేగంగా పూర్తిచేయాలి. పనుల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. నెలల తరబడి నల్లా కనెక్షన్లు ఇవ్వకపోవడంతో ఆగుంతలో పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. వీధుల్లో జరుగుతున్న పనులను వేగంగా చేపట్టేలా చూడాలి.

రాములు, కంభాళాపూర్



డీజేతో ఇబ్బంది

శ్రీరంగాపూర్ : శుభకార్యాలకు వినియోగిస్తున్న డీజే సౌండ్ సిస్టమ్‌పై నియంత్రణ లేకపోవడంతో అధికశబ్దాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. డీజేకు పోలీసులు నిబంధనలతో కూడిన అనుమతులు ఇవ్వాలి.

– విష్ణు, తాపీ మేస్త్రీ



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి మన కొత్తకోట/ఆత్మకూర్
వనపర్తి
సోమవారం । ఆగస్టు । 21 । 2017
12



వెండితెర



కొత్తకోటలో...
పరమేశ్వరి: ఫిదా
శ్రీదేవి: నేనే రాజు నేనే మంత్రి
భవానీ: జయజానకి నాయక
ఆత్మకూర్‌లో..
హెటెక్‌డీలక్స్: లై
పెబ్బేరులో..
వెంకటేశ్వర : లై

'కమ్యూనిటీ' నిర్మాణానికి భూమిపూజ

శ్రీరంగాపూర్: మండల కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నూతన భవనం కోసం ఆదివారం ఎమ్మెల్యే చిన్నారెడ్డి భూమిపూజ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు మంజూరు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. సర్పంచ్ వెంకటస్వామి, సింగిల్‌విండో అధ్యక్షులు ఆనందరాజు, మాజీ సర్పంచు రాజేంద్రప్రసాద్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కురుమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, శేఖర్, మునేందర్, ఎల్లస్వామి, కురుమయ్య పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిన్నారెడ్డి

రాజీవ్ గాంధీకి ఘననివాళి



కొత్తకోట: కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు బాబు





పెబ్బేరు: రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళ్ళర్పిస్తున్న నాయకులు, అమరచింతలో..

కొత్తకోట: ఇందిరాగాంధీ అకాల మరణాంతరం దేశం ఏమైపోతుందోనన్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్‌గాంధీ చలువ వల్లే దేశంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిందని జెడ్పీటీసీ సభ్యులు డాక్టర్ పీ.జే.బాబు కొనియాడారు. మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పీ.జే.బాబు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, శ్రావన్‌కుమార్‌రెడ్డి, పెంటన్నయాదవ్, అశోక్, సాయిలు యాదవ్, ప్రవీణ్‌కుమార్, రాములు, చంద్రాయుడు, శ్రీనువాస్‌రెడ్డి, వెంకటేష్, తిరుపతి, మోహన్‌రెడ్డి ఉన్నారు.

శ్రీరంగాపూర్: స్థానిక గ్రామ పంచాయతీ చౌరస్తాలో రాజీవ్‌గాంధీ 73వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు మహేష్‌గౌడ్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనియాడారు. సర్పంచ్ వెంకటస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు ఆనంద్‌రాజు, నాయకులు రాధాకృష్ణ, అంజనేయులు, మూర్తి, బొక్కలయ్య, వెంకటయ్య, లతీఫ్, నజీర్, హమాలీ సంఘం నాయకులు ఉన్నారు.

మదనాపురం: మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ వేమన్న, మండల యూత్ అధ్యక్షులు మహేష్‌కుమార్, సర్పంచ్ విజయేందర్ రెడ్డి, నాయకులు సత్యశీలారెడ్డి, రామచంద్రయ్య, వెంకటయ్య, రాంనారాయణశెట్టి, రాఘవేంద్ర, వడ్డెకృష్ణ, శేఖర్ ఉన్నారు.

ఆత్మకూర్:దివంగత ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతిని ఆదివారం పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్‌నాయకులు ఘనంగా జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రహెమతుల్లా, నాయకులు చికెన్ వెంకటన్న, గంగాధర్, శ్రీనివాసులు, నర్సిములు, సమద్ ఉన్నారు.

అమరచింత: పట్టణంలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు మహంకాళి విష్ణు మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. నాయకులు రాజేశ్వర్ రెడ్డి, వెంకటేష్,మహిమూద్, వెంకటేశ్వర్ రెడ్డి, బీసీరెడి ఉన్నారు.

రాజీవ్ ఆశయాలను కొనసాగిద్దాం

పెబ్బేరు: స్థానిక సుభాష్‌చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, బీసీసెల్ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, నాయకులు విజయవర్ధన్‌రెడ్డి, వడ్డె అంజి ఉన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి



శ్రీరంగాపూర్: పరీక్షలు నిర్వహిస్తున్న వెంకటయ్యగౌడ్

పెబ్బేర్:మండలంలోని చెలిమిల్ల వినాయక్ నగర్ కాలనీలోని సాక్షర్ భారత్ కేంద్రంలో జరుగుతున్న ఎన్ఐఓఎస్ పరీక్షలను వయోజన విద్యా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వీరభద్రరావ్ పరిశీలించారు. సంపూర్ణ అక్షరాస్యత కోసం కలెక్టర్ కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. జనశిక్షణ సంస్థ డైరెక్టర్ సుబ్బారెడ్డి, డీఎల్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ న్యూమాన్, ఎంసీఓ మేధ, వీసీఓలు నరసింహ, సుమలత ఉన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన

మండలంలోని తోమాలపల్లి, పెంచికలపాడులోని ఎన్ఐఓఎస్ పరీక్షా కేంద్రాలను ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు పరిశీలించారు. తోమాలపల్లి సర్పంచ్‌లు అలివేల, ఎంపీటీసీలు గోవిందునాయుడు, మన్నెం ఉన్నారు.

శ్రీరంగాపూర్: మండల కేంద్రంతో పాటు కంభాళాపూర్, నాగరాలలో ఆదివారం ఎన్ఐఓఎస్ పరీక్షను గ్రామ సమన్వయకర్త వెంకటయ్య నిర్వహించారు. సాక్షరభారత్ వయోజన విద్యాకేంద్రంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ పరీక్ష నిర్వహించారు. పరీక్షలు రాసే సమయంలో వార్డు సభ్యులు, సర్పంచ్ వెంకటస్వామి, నిర్మల రాధాకృష్ణ, బక్కయ్య, సాక్షర భారత్ సమన్వయ కర్తలు వెంకటయ్య గౌడ్, కుర్మయ్య ఉన్నారు.

పెద్దమందడి: గ్రామాల్లో అమలవుతున్న సాక్షర భారత్ కేంద్రాల్లో చదవునేర్చుకున్న వయోజనుల కోసం నిర్వహించిన జాతీయ సార్వత్రిక పరీక్ష ఆదివారం ముగిసినట్లు ఎంసీఓ శ్రీశైలం యాదవు తెలిపారు. మండలంలోని 13పంచాయతీ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎన్ఐఓఎస్ పరీక్షకు మొత్తం 702మంది హాజరు కావాల్సి ఉండగా 678మంది వయోజనులు పరీక్ష రాశారు. ఈ పరీక్షలను ఆయాగ్రామాల్లోని అంగన్‌వాడీ టీచర్లు పర్యవేక్షించారు. పర్యవేక్షకురాలు కృష్ణవేణి, వీసీఓలు అంజనమ్మ, చెన్నకేశవులు, బార్గవి, కురుమూర్తి, శ్రీనువాసులు, మల్లేష్, రాములు ఉన్నారు.



పెద్దమందడిలో..



పెబ్బేరు: కేంద్రాలను పరిశీలిస్తున్న వయోజన విద్యా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ వీరభద్రరావు

Zone Guide

జాగృతి విద్యార్థి జిల్లా ఉపాధ్యక్షుడి ఎన్నిక



నియామకపత్రాన్ని అందుకుంటున్న అశోక్

మదనాపురం: మండలంలోని అజ్జకొల్లుకు చెందిన గుండ్రాతి అశోక్‌కుమార్ గౌడ్‌ను జాగృతి విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించారు. జాగృతి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు రాష్ట్ర కన్వీనర్ పసుల చరణ్ ఆదివారం హైదరాబాదులో నియమకపత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర కమిటీకి అశోక్ కుమార్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఇద్దరు ఫీల్డ్‌అసిస్టెంట్లపై సస్పెన్షన్ వేటు

పెద్దమందడి: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో అమలవుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ విషయంలో మద్దిగట్ల, గట్లఖానాపూర్‌లో ఎలాంటి ప్రగతి కనిపించకపోవడంతో కలెక్టర్ శ్వేతామహంతి ఫీల్డ్‌అసిస్టెంట్లు బుచ్చన్న, జాంప్లానాయక్‌ను శనివారం సస్పెండ్ చేసినట్లు ఏపీఓ కుర్మయ్య ఆదివారం వెల్లడించారు.

నల్లనయ్య ఊరేగింపు



స్వామిని పల్లకీలో ఊరేగిస్తున్న భక్తులు

పెద్దమందడి: మండలంలోని వీరాయపల్లిలో జానకిరాములు నివాసంలో శ్రీకృష్ణ విగ్రహాన్ని 11 రోజుల పాటు ఇంట్లో ఉంచి త్రైత సిద్ధాంతం భగవద్గీతతో పాటు ఆధ్యాత్మికమైన భక్తిభావాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం గ్రామంలోని పురవీధుల గుండా శ్రీకృష్ణుని విగ్రహాన్ని పల్లకి ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా మహిళలు, చిన్నారులు వేషాధారణలతో కోలాటం, భజనలు చేస్తూ అందరిని అలరింపజేశారు. ఊరేగింపు అనంతరం విగ్రహాన్ని సమీపంలోని బావి వద్దకు తీసుకెళ్లారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం చేశారు. త్రైత సిద్ధాంత ఆధ్మాతిక వేత్త పురుషోత్తంశెట్టి, జానకిరాములు, భక్తులు ఉన్నారు.

కోలాటం చేస్తున్న త్రైత సిద్ధాంత భక్తులు, మహిళలు

